కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు
గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలకు
విలేకరులు కావలెను.
సెల్: 8247526179

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 34 విశాఖపట్నం, 10 నవంబరు 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఏయూతో అమెరికా విశ్వవిద్యాలయాలకు కలిసి పనిచేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఏయూతో అమెరికా విశ్వవిద్యాలయాలకు కలసి పనిచేయాలని అమెరికాలోని ఇండియానా రాష్ట్రం కార్మెల్ సిటీ మేయర్ జేమ్స్ బ్రైనార్డ్ అన్నారు. గురువారం ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించి, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మేయర్ జేమ్స్ మాట్లాడుతూ ఏయూ అధికారులు చేస్తున్న ప్రగతి, అభివృద్ధి దిశగా వారి ఆలోచనలు ఎంతో ప్రభావవంతంగా ఉన్నాయన్నారు. నగరాల నిర్మాణం ఎంతో ప్రత్యేకమైన అంశమని సంస్కృతులు, సాంప్రదాయాలు, చరిత్ర పంటివి పరిగణలోనికి తీసుకుని నగరాల నిర్మాణం జరగాలన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సమాన అవకాశాలు కల్పించేవిగా నగరాలు ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. తన నగరంలోని విశ్వవిద్యాలయాలు ఏయూతో కలసి పనిచేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. తమ నగరంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ఫార్మా రంగం, వైద్య కళాశాలలు, మెరుగైన వైద్య సదుపాయాలు తమ నగరంలో ఉన్నాయన్నారు. తమ నగరం అభివృద్ధి చెందిన విధానం, జనాభా పెరుగుదలకు అనుగుణంగా వనతులను కల్పిస్తున్నామన్నారు. కళాకారులను తమ దేశానికి ఆహ్వానిస్తామన్నారు. సుందరమైన విశాఖ నగరాన్ని చూస్తుంటే తనకు అమూయ కలుగుతోందని చమత్కరించారు.

(మిగతా 2లో)

గంజాయి రవాణాలో అంతరాష్ట్ర ముఠా హస్తం

2.19 కోట్ల విలువైన సరుకు స్వాధీనం

ఏపి నుండి రవాణా అవుతున్న గంజాయి ఆక్రమ దందాకు హద్దు అదుపు లేకుండా పోయింది. రాష్ట్ర వ్యాప్తంగా నిత్యం ఎక్కడో ఒక చోట గంజాయి పట్టుబడుతూనే ఉంది. గంజాయి స్మగ్లర్ల అక్రమ రవాణాను పట్టుకోకుండా ఉండేందుకు ఎవరికీ దొరక్కుండా కొత్త కొత్త పద్ధతులను ఫాలో అవుతున్నారు నిందితులు. రైళ్లు, బస్సులలో ప్రయాణికులతో కలిసి పోవటం, నిత్యావసర వస్తువులను సరఫరా చేసే లారీలలో పంపటం లాంటిని చేస్తున్నారు. ఇలాంటి వాహనాల్లో పంపేటప్పుడు ప్రత్యేకమైన సీక్రెట్

(మిగతా 2లో)

అప్పటి వరకు చంద్రబాబును అరెస్ట్ చేయొద్దు: సుప్రీంకోర్టు ఆదేశం

దిల్లీ: ఫైబర్ నెట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబుకు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా పడింది. ఈనెల 30న విచారణ చేపడతామని సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. ఏపీ సీఐడీ పోలీసులు తనపై నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ చంద్రబాబు పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీం.. ఫైబర్‌నెట్ కేసులో ఈనెల 30 వరకు చంద్రబాబును అరెస్ట్ చేయొద్దని ఆదేశించింది. మరోవైపు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తీర్పును దీపావళి సెలవుల తర్వాత వెల్లడిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది.

సింహగిరిపై ట్రాఫిక్ పోలీస్ అవుట్ పోస్టు ప్రారంభం



సింహాచలం, (విశాఖ సమాచారమ్): సింహగిరిపై గురువారం ఏకాదశి పర్వదినం సందర్భంగా పోలీస్ విభాగం ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ ఔట్

(మిగతా 2లో)

ప్రయాణికుల భద్రత, సౌలభ్యం రెండూ అత్యంత ప్రధానం : ఎంపీ జీవీఎల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భాజపా రాజ్యసభ ఎంపీ శ్రీ జీవీఎల్ నరసింహారావు విశాఖపట్నం విమానాశ్రయం రన్‌వేని నవంబరు 15 నుంచి రాత్రివేళ మూసివేయలన్న నౌకాదళ నిర్ణయంపై తూర్పు నౌకాదళ కమాండ్ ఎఫ్ఓసీ-ఇన్-చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్‌తో చర్చించారు.

విశాఖపట్నం విమానాశ్రయం రన్‌వే మూసివేత వ్యవధిని వీలైనంత తగ్గించాలని కోరుతూ ఎంపీ జీవీఎల్ నరసింహారావు నెల రోజుల క్రితం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మరియు రక్షణ కార్యదర్శి గిరిధర్ అరమనేనిని కలిసిన నేపథ్యంలో మరోసారి ఈఎన్‌సీ చీఫ్‌తో జీవీఎల్ చర్చించారు.

గురువారం జీవీఎల్ ఈఎన్‌సీ చీఫ్‌తో జరిగిన చర్చలో

(మిగతా 2లో)

పాక్ ఎదురుకాల్పుల్లో సైనికుడి మృతి

జమ్మూ: జమ్మూ కాశ్మీర్‌లోని సాంబా జిల్లాలోని రామ్‌గఢ్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు (ఐబి) వెంబడి గురువారం తెల్ల వారుజామున పాకిస్తాన్ రేంజర్లు అకారణంగా జరిపిన కాల్పుల్లో ఒక బిఎస్ఎఫ్ జవాన్ మరణించినట్లు అధికారులు తెలిపారు.

జిల్లాలోని సరిహద్దు అవుట్‌పోస్టులపై కాల్పులు జమ్మూ సరిహద్దులోని ఐబి వెంబడి పాకిస్తాన్ రేంజర్లు 24 రోజుల్లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం మూడోసారి.

బిఎస్ఎఫ్ జవాన్ గాయపడగా, స్థానిక ఆస్పత్రికి తరలించారు. అనంతరం అతడిని జమ్మూ లోని జిఎంసి ఆస్పత్రికి తరలిం చినట్లు అధికారులు తెలిపారు. గాయాలపాలైన జవాన్ మృతి చెందినట్లు ఓ అధికారి మీడియాకు తెలిపారు.

రాంగఢ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ బ్లాక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీందర్ సింగ్ మాట్లాడుతూ, పాక్ కాల్పుల్లో ఒక బిఎస్ఎఫ్ జవాన్ గాయపడ్డాడని మరియు చికిత్స కోసం కేంద్రానికి నివేదించారని తెలిపారు.

జెర్డా గ్రామానికి చెందిన మోహన్ సింగ్ భట్టి మాట్లాడుతూ.. తెల్లవారుజామున 12.20 గంటల ప్రాంతంలో కాల్పులు ప్రారంభమై ఆ తర్వాత షెల్లింగ్‌కు దారితీశాయి. ''మోర్టార్ షెల్లింగ్ మరియు షెల్లింగ్ కారణంగా ఐబి వెంట భయం సైకోసిస్ ప్రబలుతోంది'' అని అతను చెప్పారు.

జననేతకే మళ్లీ జనం పట్టం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గత ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి ప్రాధాన్యం లేదని.. కానీ, సీఎం జగన్ పాలనలో అయా వర్గాలకు పెద్ద పీట వేశారని వైఎస్సార్‌సీపీ కీలక నేతలు చెబుతున్నారు. సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా.. గురువారం అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో బహిరంగ సభలో ప్రసంగించారు వాళ్లు.

మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ సామాజిక వైతన్యయాత్ర సభలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. మళ్లీ వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. దివంగత నేత వైఎస్ పేదల కోసం రెండు అడుగులు ముందుకు వేస్తే.. వైఎస్ జగన్ పది అడుగులు ముందుకు వేశారు. టీడీపీ పాలనలో బడుగు బలహీనవర్గాలకు ఎలాంటి గుర్తింపు లేదు. కానీ, సీఎం జగన్ పాలనలో మాత్రం బడుగు బలహీవర్గాలకు పెద్ద పీట వేశారు.

ఎంపీ సత్యవతి మాట్లాడుతూ బడుగు బలహీవర్గాలకు సుమారు లక్ష 50 కోట్ల రూపాయల్ని వాళ్ల వాళ్ల ఖాతాల్లో నేరుగా జమ చేసింది ఈ ప్రభుత్వం. సీఎం జగన్ విజనరీ నాయకుడు. సచివాలయం.. వలంటీర్ వ్యవస్థల ద్వారా నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చారు. 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా పేదవాళ్ల జీవితాలకు అండగా నిలిచారు. తండ్రి బాటలోనే పయనిస్తూ పాలన చేస్తున్నారు. ప్రజల హృదయాల్లో సీఎం జగన్ ఉన్నారు.

మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఆడవాళ్ళు కు డబ్బులు ఇవ్వడం వలన ప్రజా ధనం వృథా చేస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. కానీ, సీఎం జగన్ మాత్రం స్త్రీని శక్తివంతురాలుగా తయారు చేస్తున్నారు. జగన్ తెచ్చిన ఏ పథకం మంచిది కాదో ప్రతిపక్షాలు చెప్పాలి. అభివృద్ధి అంటే ఒక బిల్డింగ్ కట్టడం కాదు. చంద్రబాబు ఇచ్చిన ఏ హామీని అయన నెరవేర్చలేదు. అలాంటప్పుడు మళ్లీ అధికారం ఎలా అడుగుతారు?. సీఎం జగన్ 99 శాతానికి పైగా హామీలు అమలు చేశారు. 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారు. పేదలు కోసం ఆలోచన చేసిన వ్యక్తి దివంగత నేత వైఎస్సార్. అయన

(మిగతా 2లో)

బీహార్‌లో 65 శాతానికి చేరిన రిజర్వేషన్లు

బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

సార్వత్రిక ఎన్నికల వేళ బీహార్ కుల రాజకీయాలు పతాకస్థాయికి చేరాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా ఇండియా కూటమి పార్టీలు అధికారంలో బీహార్లో కులాల సర్వే చేపట్టిన నితీశ్ కుమార్ సర్కార్.. ఇప్పుడు మరో కీలక అడుగు వేసింది.రాష్ట్రంలో కులాల సర్వేలో బయటబడిన గణాంకాల ఆధారంగా రిజర్వేషన్ల పరిమితిని పెంచుతూ నితీశ్ కుమార్ సర్కార్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోద ముద్ర పడింది. దీంతో బీహార్లో రిజర్వేషన్లు 65 శాతానికి చేరాయి.

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులకు ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో రిజర్వేషన్లను 65 శాతానికి పెంచే బిల్లుకు బీహార్ అసెంబ్లీ ఇవాళ ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేసింది. దీంతో రాష్ట్రంలో రిజర్వేషన్ల సుప్రీంకోర్టు విధించిన 50 శాతం పరిమితిని దాటిపోయాయి. నవరించిన బిల్లు చట్టరూపం దాల్చడానికి ముందు గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఆమోదం మాత్రమే మిగిలింది.

మహిళల విద్య, జనాభా నియంత్రణపై సీఎం నితీష్ కుమార్ తాజాగా చేసిన వ్యాఖ్యలపై ఇవాళ అసెంబ్లీలో గందరగోళం చెలరేగింది. అయితే ఈ గందరగోళం మధ్యే రిజర్వేషన్ల పెంపు బిల్లుకు అసెంబ్లీ ఆమోదముద్ర వేసింది. సవరించిన కోటాల ప్రకారం, ఎస్సీ అభ్యర్థులకు 20 శాతం, ఓబీసీలకు 18, ఈబీసీలకు 25 శాతం రిజర్వేషన్ లభిస్తుంది. ఎస్టీలకు రెండు శాతానికి రిజర్వేషన్ల పెంపు ప్రతిపాదించారు. ప్రస్తుతం ఈబీసీలకు 18 శాతం, వెనుకబడిన తరగతులకు 12 శాతం, షెడ్యూల్డ్ కులాలకు 16 శాతం, షెడ్యూల్డ్ తెగలకు ఒక శాతం రిజర్వేషన్లు ఉన్నాయి.

నాతయ్యపాలెం | గంభీరం | దేశపాత్రునిపాలెం
శివకాశి అయ్యన్ బాణాసంచా షోరూమ్
వీలానగర్: NH-5, మార్బుల్ షాప్ ఎదురుగా, నాతయ్యపాలెం, BHPV పోస్ట్, విశాఖపట్నం
గంభీరం: పైడా కాలేజ్ ఎదురుగా, శశి కాలేజ్ రోడ్, గంభీరం, విశాఖపట్నం
దేశపాత్రునిపాలెం: పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా
అయ్యన్ గ్రీన్ క్రాకర్స్ అమ్మబడును
AYYAN'S GREEN CRAKERS AVAILABLE
COMPANY FRESH ITEM GENUINE RATES
SIVAKASI'S Ayyan'S FIRE WORKS
For Rates Visit: www.vizagayyan.in
NH-5, Opp. Marble Shop, Natayyapalem, SHEELANAGAR, Vizag -12.
Opp. Pydah College, Sasi College Road, GAMBHIRAM, Vizag.
Paravada Mandalam, DESAPATRUNIPALEM, Anakapalli Dist.

మహువా బహిష్కరణ 'సిఫార్సు'కు.. ఎథిక్స్ కమిటీ ఆమోదం

దిల్లీ: డబ్బులు తీసుకుని లోక్‌సభలో ప్రశ్నలు అడిగారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా లోక్‌సభ సభ్యత్వం రద్దయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆమెను లోక్‌సభ సభ్యత్వం నుంచి బహిష్కరించాలంటూ చేసిన నైతిక విలువల కమిటీ సిఫార్సులు చేసింది. ఈ మేరకు మహువాపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేపట్టి రూపొందించిన నివేదికను ఎథిక్స్ కమిటీ గురువారం ఆమోదించింది.

లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు పారిశ్రామిక వేత్త హీరానందాని నుంచి మొయిత్రా డబ్బులు తీసుకున్నారన్న ఆరోపణలపై ఎథిక్స్ కమిటీ విచారణ జరిపిన నంగతి తెలిసిందే. ఈ దర్యాప్తులో భాగంగానే మహువా మొయిత్రాతో పాటు ఆమెపై ఫిర్యాదు చేసిన భాజపా ఎంపీ నిషికాంత్ దుబే, న్యాయవాది జై అనంత్ దేహ్రాద్రాయ్ (మహువా మాజీ మిత్రుడు)ను కమిటీ విచారించింది. అనంతరం 500 పేజీలతో కూడిన నివేదికను రూపొందించింది.

ఈ క్రమంలోనే భాజపా ఎంపీ వినోద్ కుమార్ సోన్కర్ నేతృత్వంలోని లోక్‌సభ నైతిక విలువల కమిటీ గురువారం సమావేశమై ఈ నివేదికను పరిశీలించింది. అనంతరం 6:4తో ఈ నివేదికను కమిటీ ఆమోదించిందిలోక్‌సభ ఎథిక్స్ కమిటీ నవంబర్ 9న TMC ఎంపీ మహువా మొయిత్రాను లోక్‌సభ నుంచి బహిష్కరించాలని సిఫార్సు చేస్తూ ఒక నివేదికను ఆమోదించింది. నివేదిక 6-4 ఓట్లతో ఆమోదించబడింది. కాంగ్రెస్ ఎంపీ ప్రణీత్ కౌర్ నివేదికకు అనుకూలంగా ఓటు వేయగా, మిగిలిన నలుగురు ప్రతిపక్ష ఎంపీలు అసమ్మతి నోట్లు సమర్పించారు.

ఈ సమావేశం అనంతరం సోన్కర్ మాట్లాడుతూ.. పానెల్‌లోని అరుగురు సభ్యులు ఈ నివేదికను సమర్థించగా.. నలుగురు వ్యతిరేకించారని వెల్లడించారు. తదుపరి చర్యల నిమిత్తం ఈ నివేదికను శుక్రవారం (నవంబరు 10న) లోక్‌సభ స్పీకరుకు సమర్పించనున్నారు. ఈ సమావేశం అనంతరం పానెల్‌లోని ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ.. ఈ సిఫార్సులు పక్షపాత ధోరణిలో ఉన్నాయని మండిపడ్డారు.

కాగా ఈ నివేదికను ఎథిక్స్ కమిటీ ఆమోదించడానికి ముందే అందులోని ముఖ్యాంశాలు బయటకు రావడం చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ కమిటీలోని కొన్ని ముఖ్య విషయాలను ఓ జాతీయ వార్తా సంస్థ బుధవారం వెలుగులోకి తెచ్చింది. మహువా మొయిత్రాను ఎంపీగా కొనసాగించరాదని, ఆమె లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని లోక్‌సభ నైతిక విలువల కమిటీ సిఫార్సు చేసినట్లు ఆ కథనం నిన్నే వెల్లడించింది.

ఇక, మొయిత్రా చర్యలు 'అత్యంత అభ్యంతరకరమైనవి, అనైతికమైనవి, హేయమైనవి, నేరపూరితమైనవి' అని ఎథిక్స్ కమిటీ తన నివేదికలో పేర్కొన్నట్లు అధికారిక వర్గాల సమాచారం. ఆమె అనైతిక వ్యవహారంపై న్యాయ, సంస్థాగత, కాలపరిమితితో కూడిన దర్యాప్తు చేపట్టాలని కమిటీ సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. కాగా.. ఎథిక్స్ కమిటీ నివేదికలోని అంశాలు ఆమోదానికి ముందే మీడియాలో రావడంపై మహువా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలంటూ లోక్‌సభ స్పీకరకు లేఖ రాశారు.

పంచాంగం

శుక్రవారం 10-11-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వయుజ మాసం

తిథి : బ. ద్వాదశి ఉ. 11.26
నక్షత్రం : హస్త రా. 12.01
వర్జ్యం : 06.44 ల 08.30

ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరూ పెంచుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రదీప సూచించారు. న్యాయస్థానంలో ఉచిత న్యాయ సేవలను కూడా అవసరమైనప్పుడు వినియోగించుకోవచ్చని చెప్పారు. లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా హిమశేఖర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. మహిళలకు రక్షణగా అనేక చట్టాలు ఉన్నాయని తెలిపారు. 498 ఏ వంటి పది చట్టాలను వివరించారు. రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. న్యాయవాదులు భరత లక్ష్మి, కుమారి, నాగేంద్ర దేవి, లీల, కళాశాల ప్రిన్సిపల్ పరమేష్, అధ్యాపకులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణ మండలి జిల్లా అధికారులకు వినతి పత్రం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో హెటిరో డ్రగ్స్ యాజమాన్యం పూర్తి స్థాయిలో అన్ని అనుమతులు లేకుండా వేస్తున్న పైపులైను పనులు వెంటనే ఆపించాలని, ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని కోరుతూ ఉగాది విశాఖపట్నం లో గల కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగిరెడ్డి, ఏఓ శ్రీనివాస్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, నాయకులు ఎం.మహేష్ బాబు, సోమేశ్వరరావు, సిహెచ్.సోమేష్, కె.కాశి, పి.రమణ, బి.నూకరాజు, ఎం.బాపూజీ తదితరులు పాల్గొన్నారు

ఆంధ్ర రాష్ట్రానికి మళ్లీ జగనే ఎందుకు కావాలి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మున్సిపాలిటీ పరిధి నెహ్రూ నగర్ సచివాలయంలోను, మండల పరిధిలో షేక్ అలీ పాలెం గ్రామంలోను ఆంధ్ర రాష్ట్రానికి జగనే మళ్లీ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని గురువారం నాడు యలమంచిలి వైసిపి మున్సిపల్, మండల నాయకులు ఆధ్వర్యం లో నిర్వహించారు. ముందుగా వైసిపి పట్టణ అధ్యక్షులు బొడ్డపు ఎర్రయ్యదొర కార్యక్రమాన్ని ప్రారంభించి, వైసీపీ జెండా ఎగురవేయగా, ఎంపీపీ బోడెపు గోవింద్ షేక్ అలీ పాలెంలో ఎగురవేశారు. మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందజేసి ఇటు రాష్ట్ర అభివృద్ధిని మెరుగుపరుస్తూనే అటు సంక్షేమంపై దృష్టి పెట్టిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అదే విధంగా మండల కేంద్రంలో మొదటి సచివాలయానికి సంక్షేమ పథకాల ద్వారా20 కోట్ల వైబడి పేద ప్రజల ఖాతాల్లోకి చేరాయి అన్నారు, మరి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి పారదర్శక పాలనతో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా,లక్షల కోట్ల రూపాయలు పేద ప్రజల ఖాతాల్లో చేరయన్నారు.కావున ఇటువంటి ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి,అదేవిధంగా మన యలమంచిలికి ఎమ్మెల్యేగా యువి రమణమూర్తి రాజు మళ్లీ కావాలి ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం లో భాగంగా ఎంపీపీ బోడెపు గోవింద్ అక్కడే నిద్ర చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.ఎస్. కొండలరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా,కౌన్సిలర్ కిరణ్,టి.శ్రీను,కే-అప్పన్ దూది నర్సింహమూర్తి,వైసీపి రూరల్ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము,పీనం వాసు, ఎల్లపు శ్రీరాములు,తోకల రాజు,మరిసా అప్పారావు, గణేష్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రక్షణ భేరి వాల్ పోస్టర్ ఆవిష్కరణ

తగరపువలస, (విశాఖ సమాచారమ్): సీపీఎం ఆధ్వర్యాన ఈ నెల 15 వ తేదీన విజయవాడ లో ప్రజా రక్షణ భేరి పేరిట తలపెట్టిన ప్రదర్శన, బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సి ఐ టి యు కార్యాలయం వద్ద గురు వారం వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ జోన్ అధ్యక్షులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ,

రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బి జె పి ని ,ఆ పార్టీకి కొమ్ము కాసే పార్టీలను ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు . రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధ, ప్రజా వ్యతి రే క విధానాలపై పోరాడాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. సిపిఎంను బలపరచాలని కోరారు.15 వ తేదీ ఉదయం విజయవాడ బి ఆర్ టి ఎస్ రోడ్డు నుంచి మహా ప్రదర్శన జరుగుతుందని అన్నారు.

ఎంబి స్టేడియం (అజాత్ సింగ్ నగర్) లో ఉదయం 11 గంటలకు బహిరంగ సభ జరుగుతుందన్నారు. ప్రధాన వక్తలు గా పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పాలిట్ బ్యూరో సభ్యులు బి వి రాఘవులు పాల్గొంటారని అన్నారు

ఈ కార్యక్రమంలో సి పి ఎం, సి ఐ టి యు నాయకులు రవ్వ నరసింగరావు, నీలాతి రాము తది తరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

ఏయూతో అమెరికా

విశ్వవిద్యాలయాలకు కలసి పనిచేయాలి

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ అమెరికా విశ్వవిద్యాలయాలు ఏయూలో నెలకొల్పిన బలమైన స్టార్టప్ వ్యవస్థ, ఇంక్యుబేషన్ కేంద్రంతో కలసి పనిచేయాలని అహ్వానించారు. ఈ దిశగా కృషిచేయాలని మేయర్ జేమ్స్‌ని కోరారు. అదే విధంగా విశాఖ నగరంలో పెరుగుతోందని, రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖను పరిపాలనా రాజధానిగా చేస్తున్న విషయాలను వివరించారు. సమీపంలో గిరిజన ప్రాంతం కలిగి ఉండటం విశాఖకు ఎంతో ప్రత్యేకతను జోడిస్తున్నాయన్నారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పరిశోధనలు, అభివృద్ధిని పీసీ స్వయంగా వివరించారు. వర్సిటీ తరపున మేయర్ జేమ్స్ బ్రైన్ట్‌ని సత్కరించి, జ్ఞాపిక బహూకరించారు.

అనంతరం మేయర్ జేమ్స్ ఏయూలో అమెరికన్ కార్నర్, ఓపెర్ ఎయిర్ థియేటర్, సెయింట్ లూక్స్ ఆడియో ఇంజనీరింగ్ స్టూడియో, స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్ ఆ హాల్‌లను సందర్శించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ పీటర్‌సెన్, ఓఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ డాక్టర్ వి.సన్యాసి రావు, యూఎన్‌డీపీ కోఆర్డినేటర్ ఎన్.ఎస్ రాజమణి, ఏయూ కళాశాలప్రిన్సిపాల్స్, జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రవాణాలో అంతరాష్ట్ర ముఠా హస్తం

లాకర్లను ఏర్పాటు చేసి రహస్యంగా పంపేందుకు అనేక రహస్య మార్గాలను ఎంచుకున్నారు. ఇలాంటి రవాణాను ఎప్పటికప్పుడు చెక్ పెడుతునే ఉన్నారు పోలీసులు. అయినప్పటికీ ఏపీలో గంజాయి రవాణాలో అంతరాష్ట్ర ముఠా రెచ్చిపోతుంది.

నెల క్రితం గన్నవరం శివారులో అనుమానాస్పదంగా ఉన్న ఓ అంతరాష్ట్ర ముఠాను పట్టుకున్నారు. తాజాగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ భారీ మొత్తంలో గంజాయి పట్టుకుంది. దాదాపు 731 కేజీల గంజాయిని జెజవాడ నగరు శివారులో పట్టుకుంది కేంద్ర సంస్థ. పట్టుబడ్డ గంజాయి విలువ 2.19 కోట్ల రూపాయలుగా తెలిపారు. ఈ నెల 7 వ తేదీన వైజాగ్ ఏజెన్సీ ప్రాంతాల నుండి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న క్రమంలో ఇంటిలిజెన్స్ సమాచారం మేరకు రంగప్రవేశం చేశారు అధికారులు. లారీ వెనుక బ్రైలర్ భాగంలో రహస్యంగా తరలిస్తున్న అక్రమ గంజాయి మొత్తాన్ని సీజ్ చేశారు. ఈ గంజాయి రవాణాలో అంతరాష్ట్ర ముఠా హస్తం ఉన్నట్లు గుర్తించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని దీని వెనక ఎవరున్నారు అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. 12 బ్రైల లారీ కింద ఒక రహస్య లాకర్‌లో అనుమానం రాకుండా తరలించేందుకు ప్రయత్నించే క్రమంలో ఈ గంజాయి పట్టుబడినట్లు వెల్లడించారు.

సింహగిరిపై ట్రాఫిక్ పోలీస్ అవుట్ పోస్టు ప్రారంభం

పోస్ట్ ను అప్పన్న ఆలయ ఈవో ఎస్ శ్రీనివాస్ మూర్తి ,ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు, దినేష్ రాజు, ఎస్ .శ్రీదేవి ఎం రాజేశ్వరి, ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్ ఇతర అధికారుల సంయుక్తంగా ప్రారంభించారు. తొలుత అవుట్ పోస్ట్ కు ఈవో ధర్మకర్తల మండలి సభ్యులు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ ట్రాఫిక్ ఔట్ పోస్ట్ వల్ల సింహగిరి పై ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఉపయోగ పడుతుంది అన్నారు.ఇక త్వరలోనే పూర్తి స్థాయిలో పోలీస్ అవుట్ పోస్టు కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి పోలీసు ఉన్నతాధికారులతో ఇప్పటికే మాట్లాడటం జరిగింది అన్నారు. త్వరలోనే ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి స్థల పరిశీలన జరిపి ఇందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు.

నూతన వాహనానికి పూజలు

సింహచలం దేవస్థానానికి సంబందించి తాజాగా రూ .28 లక్షలతో నూతన వాహనం కొనుగోలు చేశారు.. ప్రస్తుతం ఈవో వినియోగిస్తున్న కారు పాతది కావడంతో దాని స్థానంలో నూతన వాహనం కొనుగోలుకు ఇటీవల ధర్మకర్తల మండలి అనుమతి ఇచ్చింది. దీంతో నూతన వాహనం కొనుగోలు చేసి గురువారం ఈవో, ధర్మకర్తల మండలి సభ్యులు ప్రత్యేక పూజలు జరిపారు. సభ్యులు గంట్ల శ్రీను బాబు, శ్రీదేవి, ఏఈఒ ప్రమరంబ అధికారులు పూజలు నిర్వహించారు.

సింహగిరి వ్యాపారులకు సంపూర్ణ సహకారం

సింహగిరిపై ఎన్నో ఏళ్లుగా వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వర్తకులకు దేవస్థానం తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని ఆలయ ఈవో ఎస్ శ్రీనివాస్ మూర్తి,ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబులు తెలిపారు. వర్తకులకు తాజాగా ఏర్పాటు చేయనున్న తాత్కాలిక దుకాణ సముదాయాల ప్రాంతాన్ని ధర్మకర్తల మండలి సభ్యులు ఈఓ శ్రీనివాస మూర్తి కలిసి పరిశీలించారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ అధికారులు ఏర్పాటు చేసిన మాదిరిగా కాకుండా వలయాకారంలో తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేయాలని వర్తకులు వీరిని కోరారు. ఇతే వారు కోరిన విధంగానే ఏర్పాటు చేయాలని ఈవో,ధర్మకర్తల మండలి సభ్యులు అధికారులు కు సూచించారు. నూతన దుకాణాల నిర్మాణం లో కూడా వర్తకులు సూచనలు, సలహాలు పరిగణలోకి తీసుకుని ముందుకు సాగాలని గంట్ల శ్రీను బాబు కోరారు.సింహగిరి గ్రామం తరలింపు విషయం లో ప్రజలు ఎంతగానో సహకారం అందించిన విషయం పరిగణలోకి తీసుకోవాలని శ్రీను బాబు చెప్పారు.

ఎం. రాజేశ్వరి, వర్తకులు, ఇఇ శ్రీనివాస రాజు, డీఈ హరి, సిరిపురపు కనక రాజు, సునీల్, పి ఆర్ ఓ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల భద్రత, సౌలభ్యం రెండూ అత్యంత ప్రధానం : ఎంపీ జీవీఎల్

విమానాల సంఖ్యను పెంచేందుకు వీలుగా రన్‌వేను రాత్రి 9 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు మూసివేసే సమయాన్ని తగ్గించడానికి గల అవకాశాలను ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆరా తీశారు.

ఈ సందర్భంగా రోజువారీ రన్‌వే యొక్క ఉపరితలం మరియు క్యూరింగ్ కోసం నావికాదళం ప్రకటించినన్ను మూసివేత గంటలు అవసరమని ఈఎన్‌ఏస్ చీఫ్ తెలియజేశారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ సమయాన్ని తగ్గించడం మంచిది కాదని ఈఎన్‌ఏస్ చీఫ్ తెలియజేశారు.

ఇతర రక్షణ విమానాశ్రయాల కంటే విశాఖపట్నం విమానాశ్రయంలో పునరుద్ధరణ కార్యకలాపాలు ఎందుకు ఎక్కువ సమయం తీసుకుంటున్నా యన్న జీవీఎల్ ప్రశ్నకు, విశాఖపట్నం ఎయిర్‌ఫీల్డ్‌కు ఇతర పెద్ద విమానాశ్ర యాల మాదిరిగా సమాంతర టాక్సీ ట్రాక్ లేదని, దీని వల్ల విశాఖపట్నం విమానాశ్రయంలో ఉపరితల కార్య కలాపాలకు ఎక్కువ సమయం పడుతుందని ఈఎన్‌ఏస్ చీఫ్ పేర్కొన్నారు.

విశాఖపట్నం ఎయిర్‌లైన్స్ షెడ్యూల్ నుండి మూడు విమానాలు రన్‌వే మూసి వేత కారణంగా రద్దు చేయబడ్డాయని ఎంపీ జీవీఎల్ నరసింహారావు అందోళన వ్యక్తపరచగా, పగటిపూట మరిన్ని విమానాలు నడపడానికి టైమ్ స్లాట్లు అందుబాటులో ఉన్నాయని, పగటి సమయంలో విమానాల సంఖ్యను పెం చడానికి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌లో అదనపు సిబ్బందిని పెంచడానికి ఈఎన్‌ఏస్ సిద్ధంగా ఉందని ఈఎన్‌ఏస్ చీఫ్ పేర్కొన్నారు.

ఈఎన్‌ఏస్ చీఫ్‌తో చర్చానంతరం ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ, మూసివేసే సమయం, వ్యవధిలో ఎలాంటి జాప్యాలు, అంతరాయాలు ఉండవని ఉత్తరాంధ్ర విశాఖ ప్రజలకు హామీ ఇచ్చారు.

రన్ వేను10 సంవత్సరాల క్రితం బాగుచేసిన నేపథ్యంలో ప్రస్తుతం రన్ వే పునరుద్ధరణ పెర ప్రయాణికుల భద్రతకు, రక్షణ కార్యకలాపాల కోసం రన్‌వేను మూసివేయవలసిన అవశ్యకతపై ప్రజలు మరియు వ్యాపారులో అవగాహన కల్పించడానికి అన్ని వర్గాల ప్రజలకు సమాచారాన్ని అందచేసే ప్రక్రియను నిర్వహించాలని ఎంపీ జీవీఎల్ ఈఎన్‌ఏస్ చీఫ్‌ను కోరారు.

జననేతకే మళ్లీ జనం పట్టం

బాటలో ఆయన కుమారుడు జగన్ పయనిస్తున్నారు. జగన్ పాలనలో ప్రజలు తమకు పలనాది కావాలని ఎక్కడ ధర్నాలు చేయలేదు. సైగా కోవిడ్ లాంటి కష్టకాలంలోనూ ప్రజలకు ఎంతో మేలు చేశారు. ఆ సమయంలో ఏపీలో ఆకలి చావులు లేవు. టీడీపీకి ఓటు వేస్తేనే పథకాలు ఇచ్చేవారు. కానీ, జగన్ పాలనలో పార్టీలకు అతీతంగా పరిపాలన సాగిస్తున్నారు. నవరత్నాల సమరయోధులా జన్మ భూమి కమిటీలకు అధికారాలు అప్పగించారు. ఈ నాలుగేళ్లలో ఇప్పటిదాకా రూ. 2 లక్షల 40 వేల కోట్లు పంపిణీలో ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఎవరు ఆరోపణ చేయలేదు. చంద్రబాబు కూడా సీఎం జగన్ పాలనపై అవినీతి ఆరోపణలు చేసే ధైర్యం చేయలేదు.

డిప్యూటీ సీఎం రాజన్న దొర మాట్లాడుతూ చంద్రబాబు అపునీ నాటకం. నీ మాటలన్నీ బూటకం. సీఎం జగనే మా నమ్మకం. మాకే కాదు.. బడుగు బలహీనవర్గాల నమ్మకం కూడా. బడుగు బలహీనవర్గాలకు మేలు చేసింది ఆయనే. ప్రజలు కోసమైనా మళ్లీ జగన్ సీఎం కావాలి. ఆయన మానవత్వం ఉన్న మనిషి. ఒక సామాన్యుడిని డిప్యూటీ సీఎం చేసిన ఘనత వైఎస్ జగన్‌ది. మరి చంద్రబాబు తన హయాంలో గిరిజనులకు ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు.

ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ పేదల కోసం పుట్టిన వ్యక్తి సీఎం జగన్. సామాన్యులను రాజకీయ నాయకులుగా చేసిన ఘనత ఆయనది. జగన్ పాలనలో సామాజిక సాధికారత సాధ్యమైంది. బడుగు బలహీనవర్గాలు వారు జగన్ పాలనలో తలెత్తుకొని తిరుగుతున్నారు. ఈ సాధికార యజ్ఞం కొనసాగాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలి. చంద్రబాబు మాయ మాటల్ని నమ్మొద్దు. బడుగు బలహీనవర్గాలకు సీఎం జగన్ అవసరం ఉంది.

అంతకు ముందు మంత్రి గుడివాడ అమర్నాథ్ సారథ్యంలో సామాజిక సాధికార యాత్ర ఎన్టీఆర్ స్టేడియానికి చేరుకుంది. భారీగా జనం హాజరు కాగా.. డిప్యూటీ సీఎంలు బూడి ముత్యాల నాయుడు, రాజన్న దొర, మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎంపీ సత్యవతి, జల్లా వైసీపీఅధ్యక్షుడు బొత్తిటి ప్రసాద్, ఎమ్మెల్సీ పరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు ధర్మ అదీప్ రాజు, ఉమా శంకర్ గణేష్ పాల్గొన్నారు.

బీహార్‌లో 65 శాతానికి చేరిన రిజర్వేషన్లు

వెనుకబడిన తరగతుల మహిళలకు ప్రస్తుతం ఉన్న మూడు శాతం రిజర్వేషన్‌ను రద్దు చేశారు.

బీహార్ అసెంబ్లీలో సవరించిన బిల్లు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి 10 శాతం రిజర్వేషన్‌ను మినహాయించింది, అలాగే మొత్తం కోటాలను 75 శాతానికి తీసుకువెళ్లబోతోంది. బీహార్‌లోని 13.1 కోట్ల మందిలో 36 శాతం మంది ఈబీసీలకు చెందిన వారని, 27.1 శాతం మంది వెనుకబడిన తరగతులకు చెందిన వారని గతంలో కులాల సర్వే పేర్కొంది. ఈ నేపథ్యంలో జనాభా ప్రాతిపదికన ఇప్పుడు రిజర్వేషన్లను కూడా పెంచారు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 10-11-2023

ఎవరు ఆదర్శం?

ఈ ప్రశ్న తరచూ స్నేహితుల నుంచి ఎదురవుతూ ఉంటుంది. జవాబుగా తల్లిదండ్రులు, గురువు, ఇష్టదైవం పేరు చెబుతారని ఊహిస్తారు. స్నేహితుల ఊహ నిజమని భావించడంలో తప్పేమీ లేదు. జీవితంలో తల్లిదండ్రులు, గురువు, దేవుని కన్నా ఆదర్శం మరెవరుంటారు? అందుకే 'మాతృమాన్ పితృమాన్ ఆచార్యవాన్ పురుషోవేద' అని చెబుతుంది శతపథ బ్రాహ్మణం. తల్లిదండ్రులు, గురువు సముచిత రీతిలో జ్ఞాన, విజ్ఞానాలు అందించినప్పుడే మనుష్య నిర్మాణం చక్కగా జరుగుతుందని ఆ మాటలకు అర్థం.

గాయత్రీ మంత్రంలోని 'భర్గో దేవస్య ధీమహి' అనే వాక్యాన్ని గమనిస్తే భగవంతుని స్వరూపం వెల్లడవుతుంది. నిర్గుణుడు, నిర్వికారుడు, దోషరహితుడైన భగవంతుడే భర్గుడు. అతడు ధారణశక్తి కలిగిన మా బుద్ధిని ప్రేరేపించుగాక అని భావం. ఇక్కడ మనం దివ్య గుణాలు అనగా, సృష్టి రచనతో పాటు పోషించుట, రక్షించుట అనే సుగుణాలు కలిగిన దేవుణ్ని ఆదర్శంగా తీసుకుంటున్నామని గ్రహించాలి. ముఖ్యంగా భగవంతుడు సత్వం, రజస్సు, తమస్సు అనే ప్రకృతి గుణాలకు కట్టుబడనివాడు. అట్లే మనో వికారాలుగా భావించే శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాలకు దూరంగా ఉన్నవాడు. రాగద్వేషాలకు అతీతుడు. అలాంటి భగవంతుడే మాకు ఆదర్శం కనుక ఆయనే మమ్మల్ని మంచి మార్గంలో నడిపించాలని అనుకోవడం మానవుడి కర్తవ్యం.

లోకంలో అందరూ ఆదర్శ పురుషులు కాకపోవచ్చు. కానీ, ఎవరు ఆదర్శ పురుషులో వారే మనకు ప్రమాణంగా నిలుస్తారు. ఒక్కసారి భగవద్గీతను అవలోకిస్తే.. లోకం శ్రేష్ఠ పురుషుడినే ఆదర్శంగా తీసుకుంటుందని, శ్రేష్ఠుడు దేన్ని ఆచరిస్తాడో దాన్నే ఆచరిస్తుందని, దేన్ని ప్రమాణంగా తీసుకుంటాడో దాన్నే ప్రమాణంగా తీసుకుంటుందని శ్రీకృష్ణుడే స్వయంగా ప్రకటించాడు. మనకు జగద్గురువైన శ్రీకృష్ణుని కంటే ఆదర్శ పురుషుడు మరొకడు లేడు. ఆయన యోగీశ్వరుడు, సమ దర్శనుడు, ద్వంద్వాతీతుడు. లాభనష్టాలను, మానవమానాలను సమానంగా లెక్కించినవాడు. నిరంతరం ఆసక్తి రహితుడై కర్తవ్య కర్మలను ఆచరించినవాడు, నిష్కామ కర్మయోగి, మహాజ్ఞాని. 'కర్మేంద్రియైః కర్మ యోగమ్ ఆసక్తః స విశిష్యతే' ఫలాపేక్షలేనివాడై, ఇంద్రియాలను జయించి, నిష్కామ కర్మయోగాన్ని ఆచరించేవాడే శ్రేష్ఠుడని కృష్ణుడు చెప్పిన మాటలు గమనింప దగ్గవి.

శ్రీకృష్ణుడు ఎన్నడూ కర్మయోగం నుంచి వైదొలగలేదు. పాండవ పక్షపాతి అనే ముద్ర తలదాల్చినప్పటికీ ఆయన ఎప్పుడూ ధర్మపథం నుంచి తప్పుకోలేదు. యుద్ధం క్షత్రియ కర్మ కనుక, దాన్ని ధర్మంగా లెక్కించి యుద్ధం చేయమని అర్జునుడికి ఉపదేశించాడు. తనకు ముల్లోకాల్లో చేయదగిన కర్మలేవీ లేనప్పటికీ, పొందదగిన ఫలాలు కనిపించనప్పటికీ తాను మాత్రం కర్మ యందే ప్రవర్తిస్తున్నానని చెప్పడం కృష్ణ భగవానునికే సరిపడింది.

కృష్ణుని నోట ఒక విచిత్రమైన మాట వినిపిస్తుంది. ఫలాపేక్షతో అజ్ఞానులు ఏ విధంగా కర్మలాచరిస్తారో, ఫలాపేక్ష లేకుండా అదేవిధంగా విద్వాంసులు కూడా కర్మలు చేయాలని చెప్పడం గొప్ప విషయం. చెడు కర్మలపై చెడ్డవారికెంత మక్కువ ఉంటుందో, మంచి పనులపై మంచివారికీ అంతే శ్రద్ధ ఉండాలని ఇక్కడ మనం గ్రహించవలసి ఉన్నది. అయితే, అజ్ఞానుల బుద్ధిని సన్మార్గంలో నడిపించడానికి, జ్ఞాని స్వయంగా ఆచరించి చూపాలిగాని, వారిబుద్ధిని భ్రమింపజేయరాదని చెప్పిన విషయం పండితులకు శిరోధార్యం. 'న బుద్ధిభేదం జనయేత్ అజ్ఞానాం కర్మ సంగినామ్' ధర్మంగా చేపట్టిన పని శ్రేష్ఠమైంది అయినా, కాకపోయినా తప్పక చేయవలసిందేనని, ఒకవేళ మరణం సంభవించినా స్వధర్మంలోనే నిలవడం శ్రేయస్కరం అని కృష్ణుడు చాటిచెప్పాడు. పురుషోత్తముడు, యోగీశ్వరుడైన శ్రీకృష్ణుడు నడిచిన, చూపిన మార్గంలో నడిచేవారు అదృష్టవంతులు. ఫలాపేక్ష లేకుండా వేద విహిత కర్మలు చేసేవారు జీవన్ముక్తులు.

ఏఎస్అర్ జిల్లాకు ఉచితంగా 75 లక్షల ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు మంజూరు

పాడేరు, (విశాఖ సమాచారమ్): ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం దేశంలో 75 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉచితముగా ఇచ్చుటకు నిర్ణయించుకొని ఉన్నారు ఈ విషయమై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్ గారు ఆయిల్ కంపెనీలతో అనగా హెచ్ పి సి బిపిసి ఐఓసి సేల్స్ ఆఫీసర్లతో మరియు జాయింట్ కలెక్టర్ గారు పిఓ పాడేరు పిఓ చింతూరు పిఓ రంపచోడవరం మరియు పౌరసరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో గ్యాస్ కనెక్షన్ లేని వారికి ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్ జారీ చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని కనీసం జిల్లాలో పదివేల గ్యాస్ కనెక్షన్స్ మంజూరు చేయుటకు గాను యాక్షన్ ప్లాన్ చేసుకోవాల్సింది గాను ఆదేశాలు జారీ చేసి ఉన్నారు ఈ పథకం కింద రైస్ కార్డు పొందుటకు18 సంవత్సరాలు నిండిన ఆడమనిషి పేరుమీద గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయబడుతుంది.

గ్యాస్ కనెక్షన్ ఉచితంగా పొందుటకు ఈ క్రింది డాక్యుమెంట్స్ పత్రములు పొందుపరచవలెను

1) రైస్ కార్డు (రేషన్ కార్డు) 2) కుటుంబంలో అందరూ వయోజనుల 18 సంవత్సరాలు దాటిన వారి ఆధార్ కార్డు కాపీ 3) బ్యాంకు పాస్ పుస్తకము జిరాక్స్ కాపీ జిల్లాలోని ప్రతి సచివాలయము లో కనీసం 100 గ్యాస్ కనెక్షన్లు జారీ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు

అదేవిధంగా మండలంలో జిసిసి లేక ఐటిడిఏ గ్యాస్ ఏజెన్సీలలో సమావేశ నిర్వహించి గ్యాస్ కనెక్షన్ దరఖాస్తులు సేకరించవలెనని తెలియజేయడమైనది

ఉజ్వల పథకం కింద జారీ చేయబడు గ్యాస్ కనెక్షన్లు పూర్తి ఉచితము అని విషయము మీడియా ద్వారా విస్తృతముగా ప్రచారం చేయవలెనని తెలిపి ఉన్నారు

సచివాలయము వెలుగు సిబ్బంది వారు గ్రామాలలో గల అర్హులైన కుటుంబాల నుండి సంబంధిత డాక్యుమెంట్లు పత్రాలు సేకరించి మండల పరిధిలో గల Lpg డిస్ట్రిబ్యూటర్ ద్వారా దరఖాస్తు చేయించవలెనని ఆదేశించినారు

ఈ విషయమై ఏమైనా సందేహాలు ఉన్నచో ఆయిల్ కంపెనీ వారిని టెక్నికల్ సపోర్టు అందించవలసినదిగాను పేద గిరిజనులందరికి గ్యాస్ కనెక్షన్ అందేలా చూడవలసిందిగాను తెలియ జేశారు. సదరు పథకాన్ని పథకాన్ని జిల్లాలో అందరూ లబ్ధి అందరూ అర్హులైన కుటుంబాలు వినియోగించు కోవలసినదిగాను, చూడవలసిందిగా క్షేత్ర సహాయ సిబ్బందికి ఆదేశములు జారీ చేసి ఉన్నారు.

విశాఖ విమానాశ్రయం రాత్రిపూట మూసివేత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 15 నుంచి రాత్రిపూట విశాఖ విమానాశ్రయం మూసివేస్తున్నట్టు ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. రన్‌వే పునరుద్ధరణ పనుల కోసం రాత్రి 9 నుంచి ఉదయం 8 గంటల వరకు విమానాశ్రయం మూసివేయనున్నట్టు వెల్లడించారు. ఈ నేపథ్యంలో పగటిపూట విమాన సర్వీసులు పెంచాలని అధికారుల నిర్ణయించారు. రాత్రిపూట విమానాశ్రయం మూసివేతపై నౌకాదళ అధికారులతో ఎంపీ జీవీఎల్ చర్చించారు. రన్‌వే పనుల కోసం రాత్రిపూట మూసివేత తప్పదని ఈఎన్సీ చీఫ్ పేర్కొన్నారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. పగటిపూట సర్వీసులు పెంచుకునేందుకు సుముఖత వ్యక్తం చేశారు. రన్‌వే పునరుద్ధరణ పనులు పూర్తి చేసేందుకు 4 నుంచి 6 నెలల సమయం పడుతుందని అధికారులు భావిస్తున్నారు.

రేషన్ సరుకుల పంపిణీలో అలసత్వం వహించరాదు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం, నవంబర్ 9: రేషన్ సరుకుల పంపిణీలో ఎలాంటి జాప్యం చేయరాదని ఎం.డి.యు. వాహనాల ద్వారా సకాలంలో లబ్ధిదారులకు సరుకులు అందజేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ . లక్ష్మి రెడ్డి నిర్వాహకులను, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఆయన నగరంలో పలు రేషన్ డిపోలు,అంగన్వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాల, మధ్యాహ్న భోజనం పథకాలను తనిఖీ చేసి తగు సూచనలు ఇచ్చారు. పంపిణీలో పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జిల్లా పౌర సరఫరాల అధికారి సూర్య ప్రకాష్ రావు, ఇతర శాఖల అధికారులతో కలిసి ఆహార కమిషన్ సభ్యుడు లక్ష్మి రెడ్డి చినగదిలి మండలంలో పలు రేషన్ డిపోలను, రేషన్ పంపిణీ వాహనాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో అరిలోవ అంబేద్కర్ నగర్లో గల రేషన్ డిపో నెంబర్ 228 లో తనిఖీ నిర్వహించి అక్కడ ఐదు క్వింటాల్ బియ్యం తక్కువగా ఉండడం చూసి షాప్ ను సీల్ వేయించి, 6A కేసు నమోదు చేయమని డిఎస్ఓకు ఆదేశించారు. స్టాక్ సరిపడ లేకపోవడం, రిజిస్టర్ నిర్వహణ సరిగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బియ్యం పంపిణీ వాహనంలో పంచదార మరియు గోధుమ పిండి నందు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. బియ్యం పంపిణీ వాహనదారుడు అక్రమాలకు పాలుపడుతున్నట్లు ఆహార కమిషన్ సభ్యులు గుర్తించి తగు చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా పౌరసరఫరాల అధికారి కి ఆదేశించారు. అరిలోవ అంగన్వాడీ 6 లో గుడ్లు ఎక్కువగా ఉండడం కనుగొన్నారు. సూపర్వైసర్ సరియైన తనిఖీలు జరుపనందున సూపర్వైజర్ , అంగన్వాడీ సహాయకురాలు కి మెమో జారీ చేయాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కు ఆదేశించారు. అడివివరం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు భోజనం తనిఖీ చేసి అక్కడ భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేసారు. అడివివరం లో మహాత్మా బాపు జ్యోతి రావు పూలే వసతి గృహం నందు తనిఖీ నిర్వహించి, అక్కడ పిల్లలకు అందిస్తున్న భోజనం విషయంలో అసంతృప్తి వ్యక్తం చేసారు. కందిపప్పు, ఇతర సరుకులు సరియైన నాణ్యత లేనివి గమనించి వాటిని పరీక్షలు నిర్వహించి నివేదిక ఇవ్వమని జిల్లా ఫుడ్ కంట్రోలర్ కు ఆదేశాలు జారీ చేసారు. అడివివరం లో అంబేద్కర్ గురుకులం నందు, ఆనందపురం పాయింట్ నందు తనిఖీలు నిర్వహించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.

కార్యక్రమంలో ఐసిడియస్ పిడి వెంకటేశ్వరి, డియమ్ సివిల్ సప్లై రాజేశ్వరీ, డిఇఓ చంద్రకళ, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రామా రావు , రెవెన్యు ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటికి ప్రాధాన్యత ఇచ్చిన కౌన్సిల్ సమావేశం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పట్టణ మున్సిపల్ కార్యాలయంలో గురువారం నాడు మున్సిపల్ చైర్మన్ పిల్లా రమకుమారి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అజెండాలో పొందుపరిచిన పలు అంశాలను కౌన్సిలర్లు ఆమోదించారు.అనంతరం పలు వార్డులలో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్వో ఎస్.రాణిఅమ్మాజీని కోరారు.అనంతరం వైస్ చైర్మన్ అరేపు గుప్తా మాట్లాడుతూ పట్టణంలో పరమేశ్వరి థియేటర్ వద్ద,పాత జాతీయ రహదారి పక్కన బాలికల కళాశాల వసతి గృహం సమీపంలో మధ్య ఏర్పాటు చేసిన వైన్ షాప్ లను తొలగించాలని ఇదివరకు సమావేశంలో తెలియజేసినప్పటికీ దానిపై తగు చర్యలు తీసుకోలేదని, ఇప్పుడైనా ఆ విషయంపై ఆలోచించి చర్యలు చేపట్టాలని కోరారు.అనంతరం కౌన్సిలర్ మరినీశ్వరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీలో కరెంట్ సమస్యలు ఎక్కువయ్యాయని విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. దానితో పాటుగా పట్టణంలో కుక్కల బెడద చాలా ఎక్కువైందని, చిన్నపిల్లలు,వృద్ధులతో పాటుగా పట్టణ వాసులంతా ఇబ్బంది పడుతున్నారన్నారు.వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ టిడ్కో గృహాల వద్ద డ్రైనేజీ నీరు తన స్థలంలోకి వచ్చేస్తుందని దానికి శాశ్వత పరిష్కారం చూపించాలని చైర్ పర్శన్ ద్వారా మున్సిపల్ అధికారులను కోరారు.కొత్తపాలెం కౌన్సిలర్ రాపేటి సంతోష్ మాట్లాడుతూ గ్రామంలో అక్రమంగా లే అవుట్ లు వేస్తున్నారని దీనిపై సంభంధిత మున్సిపల్ అధికారులకు తెలియజేయగా తమ పరిధిలో లేదని తాశీల్దార్ కు తెలియపరచాలని చెప్పారు.దీనిపై చైర్ పర్శన్ స్పందిస్తూ టిపిఓ శ్రీలక్ష్మితో మాట్లాడుతూ అది మున్సిపాలిటీ పరిధిలోకి వస్తుందని పరిధిలో లేదని చెప్పడం సరికాదన్నారు.తెరువుపల్లి కౌన్సిలర్ శ్రీను మాట్లాడుతూ వాలంటీర్ల జీతాల విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తాశీల్దార్ ఎస్. రాణి అమ్మాజీ, మున్సిపల్ కమిషనర్ కె.ఎస్ కొండలరావు,మున్సిపల్ డి ఈ ఈ వీరయ్య,మ్యానేజర్ ప్రభాకర్ రావు,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

DR.CHAITHANYA MURTHY K
MBBS(ANDHRA MEDICAL COLLEGE/KGH)
POST GRADUATE
FELLOWSHIP IN DIABETES
(CMC VELLORE)
SCOPE CERTIFIED (OBESITY)
PG CLINICAL ENDOCRINOLOGY(ESE)

"Completum aditus diabete cura"
DR.CHAITHANYA'S
MULTISPECIALITY CLINIC | DIABETES

"COMPLETE ACCESS TO DIABETES CARE WITH A HOLISTIC APPROACH"

Doctor Consultation
Diet Counselling
Diagnostic Services
Pharmacy
Latest treatment protocols
Multi-Disciplinary Approach

CLINIC TIMINGS
7 AM - 1 PM
AND
5 PM - 9 PM

08914859994
6309259994
FOR APPOINTMENTS

OPEN TO SERVE YOU

SPECIALISED IN

TYPE 1 DIABETES
PANCREATIC DIABETES
GESTATIONAL DIABETES
MODY(GENETIC FORM OF DIABETES)
DIABETIC FOOT ULCER
YOUNG ONSET DIABETES
REMISSION OF DIABETES

CONSULTATION TIMINGS

8 AM - 12 PM
AND
5 PM - 9 PM

ప్రాణం తీసిన రోబో.. కూరగాయల బాక్స్ అనుకొని..

సూపర్‌స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'రోబో' ప్రొఫెసర్ బోరా తయారు చేసిన రోబో గన్ను తీయమంటే బన్ను తీసిన సన్నివేశం గుర్తుంది కదా! తాజాగా ఇలాంటి ఘటనే దక్షిణ కొరియాలో ఓ ఫ్యాక్టరీలో నిజంగా జరిగింది. అయితే, సినిమాలో ఆ సన్నివేశం నవ్వుపుట్టించినప్పటికీ నిజ జీవిత సంఘటన మాత్రం ఓ వ్యక్తి మరణానికి కారణమైంది. టెక్నాలజీలో లోపాలుంటే అది ఎంతటి ప్రమాదానికి దారి తీస్తుందో చెప్పడానికి ఇది ప్రత్యక్ష ఉదాహరణ. వివరాల్లోకి వెళితే..

చాలా అరుదుగా జరిగే ఈ సంఘటన దక్షిణ కొరియాలోని ఓ వ్యవసాయ ఉత్పత్తుల ఆధారిత ఫ్యాక్టరీలో చోటుచేసుకుంది. రోబో అనుసంధానంతో పనిచేసే ఓ మెషీన్.. మనిషిని, కూరగాయలతో ప్యాక్ చేసిన పెట్టెతో పొట్లుకోవడంలో విఫలమైంది. ఇదే ప్రమాదానికి దారితీసిందని స్థానిక పోలీసులు తెలిపారు. కంపెనీ ప్యాకింగ్ విభాగంలో పారిశ్రామిక రోబోలను అమర్చారు. ఇవి కూరగాయలతో నింపిన పెట్టెలను తీసి కన్వేయర్ బెల్టపై వేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఓ రోబో.. దగ్గర్లో ఉన్న వ్యక్తిని పెట్టెలా భావించి అతన్ని లాగి బెల్టపై బలంగా పడేసింది. అది తన మరచేతులతో మనిషిని గట్టిగా పట్టుకున్నప్పుడు అతడి ఛాతి, ముఖం ఛిద్రమయ్యాయి. వెంటనే అసుపత్రికి తరలించినప్పటికీ.. ప్రయోజనం లేకుండా పోయింది.

రోబోలో లోపం వల్ల అది మనిషిని బాక్స్‌లా గుర్తించిందని కంపెనీ వివరణ ఇచ్చింది. రెండు రోజుల క్రితమే రోబో సెన్సర్‌లో లోపం ఉందని ఫ్యాక్టరీ సిబ్బంది గుర్తించినట్లు పేర్కొంది. దాన్ని బాగు చేయడానికి తయారీ కంపెనీకి సమాచారం ఇచ్చినట్లు వెల్లడించింది. దాన్ని బాగు చేస్తున్న క్రమంలోనే ఈ ప్రమాదం జరిగిందని.. పైగా మరమ్మతు నిర్వహిస్తున్న వ్యక్తినే అది పొరబడిందని పేర్కొంది. దక్షిణ కొరియాలో ఇలాంటి ప్రమాదం జరగడం ఈ ఏడాది ఇది రెండోసారి. మార్చిలో ఓ వాహన తయారీ సంస్థలో ఓ కార్మికుడు రోబో వేతిలో చిక్కి తీవ్రంగా గాయపడ్డారు.

ఎవరినో ప్రేమిస్తోందని డౌట్.....

పిల్లల ప్రేమ విషయాల్లో కొందరు పెద్దలు అవేశానికి పోకుండా పిల్లల ఇష్టాన్ని గౌరవిస్తారు. మరికొందరు మాత్రం పిల్లల మీద కోపం పెంచుకుంటారు. ఈ తండ్రి మాత్రం..

ప్రేమలు చాలా సాధారణం అయిపోయిన కాలమిది. అమ్మాయిలు, అబ్బాయిలు ప్రేమలో పడటం, ప్రేమ విఫలాలు చేసుకోవడం జరుగుతూనే ఉన్నాయి. పిల్లల ప్రేమ విషయాల్లో కొందరు పెద్దలు అవేశానికి పోకుండా పిల్లల ఇష్టాన్ని గౌరవిస్తారు. మరికొందరు మాత్రం పిల్లల మీద కోపం పెంచుకుంటారు. ఓ వ్యక్తి తన కూతురి ప్రేమ విషయంలో దారుణంగా ఆలోచించాడు. తన కూతురు ప్రేమించిన వ్యక్తి ఎవరో తెలుసుకుని అతన్ని ఇబ్బందుల పాలు చేసేందుకు ఊహించని ప్యూహం పన్నాడు. ఇందులో భాగంగా కన్నతండ్రి ప్రాణాలే తీశాడు. ఈ సంఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే..

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బారాబంకిలో బహదూర్ రావత్ అనే 80ఏళ్ళ వృద్ధుడు నివసిస్తున్నాడు. ఇతని కొడుకు సంతమ్ కు పెళ్లై పిల్లలకు వచ్చిన ఓ కూతురు కూడా ఉంది. అయితే సంతమ్ కూతురు జైద్ పూర్ లో నివసించే బిట్టూ అనే కుర్రాడిని ప్రేమించింది. తమ ప్రేమను సంతమ్ ఒప్పుకోవడనే కారణంతో అతని కూతురు బిట్టుతో కలసి పారిపోయింది. ఈ విషయం తెలుసుకున్న సంతమ్ జైద్ పూర్ పోలిస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు బిట్టుపై కేసు నమోదు చేసి అతన్ని జైలుకు తరలించారు. ఆ తరువాత బిట్టు బెయిల్ పై జైలు నుండి బయటకు వచ్చాడు. ఈ విషయం అంతా తెలుసుకున్న సంతమ్ తండ్రి బహదూర్ తెలుసుకున్నారు. తన మనవరాలికి బిట్టుతో పెళ్లి చేస్తానని ఆమెకు మాట ఇచ్చాడు. మనవరాలి జీవితం బాగుండాలనే ఆలోచనతో తన ఆస్తి మొత్తం మనవరాలి పేరు మీదనే రాశాడు. ఆర్థిక సహాయంతో మనవరాలిని, ఆమె ప్రేమికుడిని ఆదుకుంటున్నాడని బహదూర్ మీద అతని కొడుకు సంతమ్ కు కోపం పెరిగిపోయింది.

తన తండ్రి మద్దతు లభిస్తున్న వారిని విడదీయడానికి, బిట్టును ఇబ్బందుల్లోకి నెట్టడానికి సంతమ్ పక్కా ప్లాన్ వేశాడు. పాలలో గదిలో నిద్రిస్తున్న తండ్రి దగ్గరకు వెళ్లి గొంతు పిసికి హత్య చేశాడు. అనంతరం ఇటుక తీసుకుని బహదూర్ ముఖం మీద గట్టిగా కొట్టి గాయాలు చేశాడు. ఇల్లంతా చెల్లాచెదురు చేసి సీన్ క్రియేట్ చేశాడు. ఇదంతా చేసిన తరువాత జైద్ పూర్ పోలిస్ స్టేషన్ కు వెళ్లి తన తండ్రిని హత్య చేశారనే ఆరోపణలు చేస్తూ బిట్టూతో సహా నలుగురిపై ఫిర్యాదు చేశాడు. ఈ కేసు విచారిస్తున్న పోలీసులు అసలు నిజం పట్టుకోగలిగారు. సంతమ్ తన తండ్రిని హత్య చేశాడని కనుక్కున్నారు. అనంతరం సంతమ్ ను అరెస్ట్ చేసి పోలిస్ స్టేషన్ కు తరలించారు.

స్కూటీపై వెళ్తుండగా ప్రమాదం
ముగ్గురి మృతి

మనోహరాబాద్: మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కల్లకల్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా.. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి.. వెళితే మెదక్‌లోని రాంనగర్‌కు చెందిన మల్లెకసుల్లానా స్కూటీపై ఇద్దరు బాలికలు, ఓ బాలుడిని తీసుకుని మేథల్ నుంచి తూప్రాన్ వైపు వెళ్తోంది. ఈ క్రమంలో కల్లకల్ వద్దకు రాగానే స్కూటీ డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో వారంతా కింద పడ్డారు. అదే సమయంలో గుర్తు తెలియని వాహనం వారిపైనుంచి వెళ్లడంతో ఘటనాస్థలంలోనే మల్లెకసుల్లానాతో పాటు ఓ బాలిక, బాలుడు మృతిచెందారు. మరో బాలికకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు అప్రమత్తమై తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై కరుణాకరరెడ్డి ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపీ విజయసాయి కాన్వాయ్
ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

ఒంగోలు అర్బన్, వైకాపా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కాన్వాయ్‌లోని వాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఒంగోలు నగర పరిధిలో బుధవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. కనిగిరిలో నిర్వహిస్తున్న వైకాపా సామాజిక సాధికార బస్సు యాత్రలో పాల్గొనేందుకు ఎంపీ విజయసాయిరెడ్డి ఒంగోలు నుంచి వస్తున్నారు. పేర్నమిట్ట సమీపంలోని పొగాకు వేలం కేంద్రం వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పూనాటి నాగేశ్వరరావును ఆయన కాన్వాయ్‌లోని ఓ వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ఎంపీ ప్రయాణిస్తున్న కారే ఢీకొట్టిందని, ప్రమాదం తరువాత విజయసాయిరెడ్డి మరో వాహనంలో వెళ్లారని స్థానికులు చెబుతున్నారు. కృతగ్రాతుడు నాగేశ్వరరావు స్వస్థలం బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం రావినూతల కాగా, పేర్నమిట్టలోని ఓ రైస్‌మిల్లులో పనిచేస్తూ అదే ప్రాంతంలో నివాసముంటున్నారు.

విద్యార్థితో శృంగారం
టీచర్ అరెస్టు

అమెరికా: విద్యాబుద్ధులు నేర్పాల్సిన టీచరే వికృత చేష్టలకు పాల్పడి కటకటాల పాలైంది. విద్యార్థిగి ఉన్న సమయంలో తనతో టీచర్ శృంగారంలో పాల్గొందని ఓ యువకుడు గత నెల ఆరోపణలు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ఈ సంఘటన అమెరికాలోని మాంట్‌గోమెరి కౌంటీలో చోటుచేసుకుంది.

పోలీసులు తెలిపిన ప్రకారం.. మాంట్‌గోమెరి విలేజ్ మిడిల్ స్కూల్‌లో గతంలో మెలిసా మేరీ కర్టిస్ టీచరుగా పనిచేసింది. 2015లో అదే పాఠశాలలో ఎనిమిదో గ్రేడ్ చదువుతున్న 14 ఏళ్ల విద్యార్థితో కర్టిస్ శృంగారంలో పాల్గొంది. అప్పుడు ఆమెకు 22 ఏళ్లు. విద్యార్థిగి ఉన్నప్పుడు తనతో టీచర్ శృంగారంలో పాల్గొందని గత నెలలో బాధిత వ్యక్తి ఆరోపణలు చేశారు. దీంతో పోలీసులు విచారణ చేపట్టి ఆమెను అరెస్టు చేశారు. బాధిత విద్యార్థికి పలుమార్లు మద్యం తాగించి, గంజాయి ఇచ్చి టీచర్ కర్టిస్ శృంగారంలో పాల్గొన్నట్లు తమ విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. అక్టోబర్ 31న ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేశామని, సదరు మాజీ టీచర్‌పై పలు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా బాధితులున్నారేమో తెలుసుకునేందుకు విచారణ కొనసాగిస్తున్నామన్నారు.

ఉగ్రవాదులకు ఎదురు నిలబడ్డాడు
అడదాని చేతిలో చితికిపోయాడు

బెంగళూరు: ఉగ్రవాదుల కాల్పులకు ఎదురుగా నిలబడ్డాడు. దేశంలోకి చొరబడిన ఉగ్రవాదులను తరిమితరిమికొట్టి ఎదురు తిరిగిన వాళ్లను ఆ సైనికుడు అంతం చేశాడు. దేశ సరిహద్దుల్లో కాపలా కాసిన వీర జవాను. నువ్వే నా హీరో, నువ్వే నాకు స్ఫూర్తి అంటూ వీర సైనికుడిని కలుసుకున్న కిలాడీ లేడీ అతని జీవితంలోకి ఎంట్రీ ఇచ్చింది. శత్రువులను సైతం గడగడలాడించిన ఆ సైనికుడు ఓ ఆడదాని దెబ్బతో ఉలోకం వదిలి వెళ్లిపోయాడు.

కిలాడీ లేడీ ప్రేమ వ్యవహారం, ఆమె బ్లాక్ మెయిల్ నాటకాలకు ఆ సైనికుడు బలి అయ్యాడు. కర్ణాటకలోని కొడుగుకు చెందిన సైనికుడిని సందేశ్ ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసు అధికారులు తెలిపారు.

సైనికుడిని మోసం చేసి అతని చావుకు కారణమైన మహిళను జీవిత అనే మహిళగా గుర్తించారు. పెళ్లయిన సైనికుడు సందేశ్ ను ప్రేమ పేరుతో వలలో వేసుకున్న జీవిత అతన్ని బ్లాక్ మెయిల్ చేసిందని పోలీసులు అన్నారు.

కర్ణాటకలోని కొడుగుకు చెందిన సందేశ్ భారత ఆర్మీలో ఉద్యోగం చేస్తున్నాడు. సందేశ్ ఇంతకు ముందే వివాహం అయ్యి పిల్లలు ఉన్నారు. దేశ సరిహద్దుల్లో ఉద్యోగం చేస్తున్న సందేశ్ సెలవుల్లో కొడుగుకు వచ్చి భార్య, పిల్లలతో కలిసి సంతోషంగా ఉండేవారు. సందేశ్ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్నాడు. ఇదే సమయంలో ఫేస్ బుక్ లో జీవిత అనే మహిళ సందేశ్ కు పరిచయం అయ్యింది.

నువ్వు ఉగ్రవాదులతో పోరాటం చేసిన రియల్ హీరో, నువ్వు అంటే నాకు చాలా ఇష్టం, నీతో శారీరక సుఖం పొందాలని అనుకుంటున్నానని జీవిత సైనికుడు సందేశ్ ను రెచ్చగొట్టింది. సందేశ్ కు మాయమాటలు చెప్పిన జీవిత అతన్ని వలలో వేసుకుంది. సందేశ్ పర్సనల్ ఫోటోలు సేకరించిన జీవిత తరువాత సైనికుడి జీవితంతో చెలగాటం ఆడింది.ఆమె రూ. 50 లక్షలు డిమాండ్ చేసింది

సైనికుడు సంతోష్ తో రొమాన్స్ చేసిన వీడియోలు అడ్డం పెట్టుకున్న జీవిత అతన్ని టార్చర్ పెట్టింది. తరువాత జీవిత ఆమె స్నేహితులు కలిసి సైనికుడు సందేశ్ ను బ్లాక్ మెయిల్ చేసి అతని నుంచి రూ 20 లక్షలు డబ్బుతో పాటు, కారు, ఆస్తి పత్రాలు లాక్కొనింది. అంతటితో సందేశ్ ను వదిలిపెట్టిన జీవిత, ఆమె ఫ్రెండ్స్ రూ 50 లక్షలు ఇవ్వకపోతే సోషల్ మీడియాలో నీ నగ్న ఫోటోలు అప్ లోడ్ చేస్తామని బెదిరించారు.

మంగళవారం నూసైడ్ నోట్ లభించగా, బుధవారం సరన్ను సమీపంలో ఆడి వస్తువులు లభ్యమయ్యాయి. మృతదేహాన్ని గుర్తించేందుకు దక్షిణ కన్నడ నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించారు. మరణించిన సైనికుడి మృతదేహం సరన్ను దిగువన కనుగొనబడింది. ఈ విషయమై అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. తదువరి విచారణ జరుగుతోంది

మతికేరి నగరం సమీపంలోని పంచనకెరె సరన్ను నుంచి బుధవారం రాత్రి అగ్నిమాపక దళం, ఎమర్జెన్సీ సర్వీసెస్, పోలీసు సిబ్బంది మృతదేహాన్ని వెలికితీశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రిటైర్డ్ సైనికుడికి వివాహమైంది. వారి ప్రైవేట్ క్షణాలను ఫోటోలు మరియు వీడియోలలో రికార్డ్ చేసిన నిందితురాలు అతన్ని బ్లాక్‌మెయిల్ రూ. 50 లక్షలు డిమాండ్ చేసింది.

టార్చర్ ఎక్కువ కావడం, అప్పటికే ఉన్న డబ్బులు, కారు, ఆస్తి పత్రాలు పోవడంతో జీవితంపై విరక్తి పెంచుకున్న సందేశ్ అతని భార్య యశోదకు జరిగిన స్టోరీ మొత్తం చెప్పాడు.

నీకు తోడుగా నేను ఉంటానని, నువ్వు ఎవ్వరికి డబ్బులు ఇవ్వనవసరం లేదని యశోధ సైనికుడు సంతోష్ కు ధైర్యం చెప్పింది. అయితే జీవిత టార్చర్ తట్టుకోలేక డెత్ నోట్ రాసిపెట్టిన సైనికుడు సంతోష్ ఆత్మహత్య చేసుకున్నాడు. తన భర్త సందేశ్ ఆత్మహత్యకు జీవిత, ఆమె స్నేహితులు కారణం అని సందేశ్ భార్య యశోధ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

30 రోజుల మారణ హోమం
1400 మంది ఇజ్రాయిలీలు
10వేల పైచిలుకు పాలస్తీన పౌరుల మృతి

గాజా సిటీలో సైనికులు పోరాడుతున్నారని ఇజ్రాయిల్ చెప్పడంతో వేలాది మంది పాలస్తీనయన్లు కాలినడకన పారిపోయారు

పలస్తీనా మీద ఇజ్రాయిల్ దాడి మొదల్కె నెల దాటింది. అక్టోబర్ ఏడో తేదీన హమాస్ ఇజ్రాయిల్ మీద వేలాది రాకెట్లు ప్రయోగించింది. ఈ దాడిలో దాదాపు 1400 మంది మరణించారు. హమాస్ దాడి చేసిన తరవాత గాజా నుంచి హమాస్ ను తుదిచెప్తేస్తానని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ ప్రతిజ్ఞ చేశారు. ఎనిమిదవ తేదీనుంచి ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న యుద్ధంలో గాజా శ్మశానంగా మారిపోయింది. ఇజ్రాయిల్ దాడిలో కనీసం పది వేల మంది మరణించారని అంచనా. వీరిలో కనీసం 40 శాతం మంది పిల్లలే. గాజాలోని విద్యాసంస్థలు, ఆసుపత్రులు నేలమట్టమైనాయి. గాజాలోని నుమారు సగం భవనాలు నేలమట్టమై పోయాయి. ఇప్పుడు అది ఒక శిథిల నగరం. హమాస్ దాడిని సమర్థించవలసిన అవసరమే లేదు. ఈ రాకెట్ల దాడిని తీవ్రంగా ఖండించవలసిందే. కానీ పలస్తీనియన్లకు ప్రాతినిధ్యం వహించే హమాస్ ఇజ్రాయిల్‌పై దాడికి గల కారణాలను విస్మరించడం నేరమే. ఇజ్రాయిల్ తీవ్రవాద దేశం అని నిరాకరించడమే. వందేళ్ల నుంచి, మరీ ముఖ్యంగా పలస్తినా గడ్డపై 1948లో ప్రపంచ రాజకీయ చిత్ర పటంలో అంతకు ముందెన్నడూ అస్తిత్వంలోనే లేని ఇజ్రాయిల్‌ను కృతిమంగా సృష్టించిన తరవాత పలస్తినియన్ల అస్తిత్వ పోరాటం కొనసాగుతూనే ఉంది. ఇజ్రాయిల్ అనునిత్యం పలస్తినియన్లపై ఏదో ఒక స్థాయిలో దాడి చేయని రోజే లేదు. నిజానికి ఇజ్రాయిల్ చేస్తున్నది యుద్ధం కాదు. రెండు దేశాల మధ్య సాయుధ ఘర్షణ జరిగితే దాన్ని యుద్ధం అనొచ్చు. కానీ ప్రస్తుతం అక్కడ జరుగుతున్నది ఏక పక్ష దాడి. నిస్సహాయులైన పలస్తినియన్ల మీద ఇజ్రాయిల్ ఈ నెల రోజుల కాలంలో వేలాది బాంబులు వేసింది. హమాస్‌ను తుదిచి పెట్టే మిషతో మొత్తం పలస్తినియన్లనే అంతమొందించే కుట్ర సాగుతోంది. మన దేశం దశాబ్దాలుగా పలస్తినియన్ల పోరాటానికి అండగా ఉండేది. యాసర్ అరఫాత్ నాయకత్వంలోని పలస్తినా విమోచన సంస్థ (పి.ఎల్.ఒ.) కు భారత్ మద్దతు ఇచ్చేది. పి.ఎల్.ఒ. ఎలీన దేశాల సరసన ఉండేది. నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరవాత ఈ విధానాన్ని పూర్తిగా తిరగతోడి యుద్ధోన్మాద ఇజ్రాయిలీ నాయకత్వానికి మద్దతు ప్రకటించారు. జాతి విముక్తి పోరాటాలకు మద్దతిచ్చే విధానానికి తిలోదకాలిచ్చారు. నెతన్యాహూకు మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మధ్య చాలా దగ్గరి పోలికలు కనిపిస్తాయి. నెతన్యాహూ తనను తాను మిస్టర్ సెక్యూరిటీ (భద్రత కల్గించే వ్యక్తి), మిస్టర్ ఎశాసమీ అని సంబోధించుకుంటారు. యూదుల పాలిత సంరక్షకుడినంటారు. మోదీ కూడా హిందువుల హృదయ సామ్రాట్ నని వారి అస్తిత్వాన్ని పరిరక్షించేవాడినని టముకు వేసుకుంటూ ఉంటారు. మోదీ కూడా ఆర్థికాభివృద్ధి గురించి తరచుగా మాట్లాడుతుంటారు. అది ఎక్కడా కనిపించడం లేదన్న వాస్తవాన్ని అంగీకరించరు. నెతన్యాహూకు, మోదీకి మధ్య పోలిక అక్కడితో ఆగదు. ఒక్క విషయంలో మాత్రం గిరిగీసినట్లు స్పష్టమైన లేదా ఉంది. నెతన్యాహూ ఇజ్రాయిల్‌కు తిరుగులేని నాయకుడు కాదు. ఆయన సంకీర్ణ ప్రభుత్వం నడుపుతున్నారు. ఆయనకు మద్దతిస్తున్న వారు కరడుగట్టిన మితవాదులు. మోదీకి సంపూర్ణమైన మెజారిటీ ఉంది. మతతత్వ ఆర్.ఎస్.ఎస్. అండ ఉంది. మోదీ లాగే నెతన్యాహూ మీడియాకు దూరంగా ఉంటారు. వారిని దరి చేరనివ్వరు. ఈ యుద్ధ సమయంలో మీడియా వారి ప్రాణాలకు తమ పూచీ పడదు అని నిస్సిగ్గుగా ప్రకటించిన ఘనుడు నెతన్యాహూ. దాడికి సంబంధించి గాజా నుంచి వాస్తవమైన వార్తలు నామ మాత్రంగానే వస్తున్నాయి. అల్ జజీరా లేకపోతే ఈ అవకాశం ఉండేది కాదేమో. మోదీ లాగే నెతన్యాహూకు కూడా విలేకరుల సమావేశం నిర్వహించడం, పత్రికల వారి ప్రశ్నలకు జవాబిస్తుడం లాంటి బాదరబందీ లేదు. తమకు స్తోత్ర పాఠాలు పాడే ఒకరిద్దరు విలేకరులతో మాత్రమే మాట్లాడతారు. హమాస్ మీద దాడి ప్రారంభించిన తరవాత ఈ "యుద్ధం" పూర్తి అయ్యే దాకా తన మీద విమర్శలు కట్టిపెట్టాలని అదేశాలు కూడా జారీ చేశారు. యుద్ధం గురించి వస్తున్న వార్తల్లో ఎక్కువ భాగం ఇజ్రాయిల్ రాజధాని తెల్ అవీవ్ నుంచి వస్తున్నవే. ఇజ్రాయిల్ దుర్మార్గ ప్రవర్తనను సమర్థించే పశ్చిమ దేశాల మీడియా అక్కడి నుంచే ఏకపక్ష సమాచారాన్ని వండి వారిస్తోంది. ఇలాంటి సమాచారం అందిస్తున్న వారికి యుద్ధ క్షేత్రంతో ఎలాంటి సంబంధమూ లేదు. నెతన్యాహూ ఎంత యుద్ధ పిపాసి అయినా అక్కడి మీడియా సాధ్యమైనంత వరకు వాస్తవాలను అందిస్తూనే ఉంది. అక్కడి పత్రికలలో నెతన్యాహూపై అనేక విమర్శలు కనిపిస్తుంటాయి. నెతన్యాహూ రాజినామా చేయాలని కూడా కొరుకుంటారు. ఈ సమాచారాన్ని పరిశీలిస్తే భద్రతకు పూచీ పడేది తామేనని, ఆర్థికాభివృద్ధి తమవల్ల మాత్రమే సాధ్యమని వాదించే నాయకులు దేశానికి భద్రత కల్పించిన దాఖలాలు లేవని రుజువు అవుతోంది. వాస్తవాలు తెలుసుకోకుండా ఇలాంటి పాలకులు సకల కట్టుదిట్టాలు

చేస్తారు. అందువల్ల జనానికి అసలు పరిస్థితి తెలియకపోవచ్చు. దశాబ్దాల పాటు వాస్తవ సమాచారం అందని అంధకార స్థితిలో మగ్గిపోతుంటారు.

కానీ సమచార విస్ఫోటనం అనుభవంలోకి వచ్చిన ఈ రోజుల్లో నిరంకుశ పాలకులు దాచిపెట్టాలనుకున్న సత్యమూ దాగదు. పలస్తినియన్ల సమస్య ఇప్పుడు వారి సమస్యగానే మిగిలిపోదలం లేదు. వారి పోరాటాలు, ఆకాంక్షలకు ప్రపంచ వ్యాప్తంగా మద్దతు సమకూరుతోంది. వివిధ దేశాలలో, ముఖ్యంగా ఇజ్రాయిల్ ఘాతుకాన్ని వెనకేసుకొచ్చే పశ్చిమ దేశాలలో నిరంతరం ఇజ్రాయిల్ దురాగతాలను ఎండగడ్తూ నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఏటిలో వేలాది మంది పాల్గొంటున్నారు. మరో విశేషం ఏమిటంటే ఇజ్రాయిల్ లో కూడా ఇలాంటి నిరసన ధ్వనులు ప్రదర్శనల రూపంలో మరింత ప్రస్ఫుటంగా వినిపిస్తున్నాయి. "వన్ టూ త్రీ ఫోర్, అక్యుపేషన్ నో మోర్" అన్న నినాదాలు అనేక దేశాల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. కరొనా మహమ్మారి పంజా విసిరిన సమయంలో పలస్తినియన్లపై ఇజ్రాయిల్ దాడులు చేసిన సమయంలో ఆ వార్తా విశేషాలు ఇతర దేశాల వారికి అంతగా అందలేదు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. వివిధ దేశాల్లో పలస్తినియన్లకు వ్యక్తమవుతున్న సంఘీభావాన్ని ముస్లింలకు మద్దతుగా మొదట్లో పరిగణించారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయి పలస్తినియన్ల హక్కుల రక్షణ మానవతా పరిరక్షణలో భాగం అయిపోయింది. అనేక దేశాల పార్లమెంటు సభ్యులు పలస్తినియన్లకు అనుకూలంగా గళం విప్పుతున్నారు. దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్న పలస్తినియన్ల గోదు ఇప్పుడు అంతటా వినిపిస్తోంది. ఇజ్రాయిల్ ప్రజలు కూడా గాజా మీద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇలాంటి వారిని పట్టుకుని బస్సుల్లో గాజా పంపిస్తామని ఇజ్రాయిలీ పోలీసు విభాగం అధినేత చేసిన హుంకరింపులను జనం ఖాతరు చేయడం లేదు. యుద్ధ వ్యతిరేక ప్రదర్శనల్లో యూదులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. గాజా పశ్చిమ తీరంలో నివసించే యూదులు రాత్రుళ్లు గాజా వెళ్లి అక్కడే నిద్రపోతున్నారు. తాము ఉన్నాం కనక ఇజ్రాయిల్ బాంబు దాడులు తగ్గుతాయనుది వారి ఆశ. రణన్నినాదాలకు అలవాటుపడ్డ వారికి ఈ నినాదులు వినిపించక పోవచ్చు.

రావికమతం మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలి

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో వర్షభావం వలన తీవ్ర కరువు ఉన్న రావికమతం, కోమర, కొగంటు, కెవిపి అగ్రహారం, గుమ్ములు పాడు, గ్రామాలు లో ఉన్న వ్యవసాయ భూములు ను జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గం ఇంచార్జి పి వి ఎస్ ఎన్ రాజు క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. కొగంటు గ్రామ రైతులు, మహిళలు తో రాజు ముఖముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలు కొల్పోయిన తమకు ఎలా భ్రతకాలో తెలియడం లేదని, వ్యవసాయ కూలీలు పనులు లేక ఇబ్బందుల్లో ఉన్నామని ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పంట నష్ట పొయిన కొంత మంది నిరుపెద రైతులు కు పార్టీ తరపున స్వంత నిధులు తో ఆర్థిక సహాయం చేస్తామన్నారు. వ్యవసాయ విద్యుత్ కలెక్షన్లకు తొమ్మిది గంటలకు నిరంతరాయంగా విద్యుత్ సప్లై చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులు కు సత్వరమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు మైచెర్ల నాయుడు, పార్టీ నాయకులు బలిజ మహేశ్, లోట్ల శివ, బంటు రామునాయుడు, ఎతిరాజ్యభూషణం, పాలమ్మ, గంజి ప్రసాదు, కోన రమణ,వరమేళు,బండి అర్జున, లోవా, బతిరెడ్డి రమణ, అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టం పై నివేదిక

విజయనగరం జిల్లాలో 2,80,738ఎకరాల్లో ఖరీఫ్ పంట కాలంలో వివిధ పంటల సాగు జరిగింది. మన జిల్లాలో చూసుకున్నట్లయితే వరి ప్రధాన పంట. ఇది 2,31,835 ఎకరాల్లో సాగు అయ్యింది. జిల్లాలో జూన్ నెలలో సాధారణం కన్నా 52 శాతం తక్కువ వర్షపాతం నమోదవడం, అదేవిధంగా ఆగస్టు నెలలో సాధారణం కన్నా 24 శాతం తక్కువ, మరియు అక్టోబర్ నెలలోసాధారణం కన్నా87 శాతం తక్కువ వర్షపాతం నమోదవడం జరిగింది. దీని మూలంగా జిల్లాలోని తొమ్మిది వేల పైన గల సాగునీటి చెరువులలో సరైన మోతాదులో నీరు చేరడం జరగలేదు. దీని మూలంగా ఈ యొక్క చెరువులపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులు అక్టోబర్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. తోటపల్లి ప్రాజెక్ట్ ద్వారా జిల్లాలో పది మండలాలకు నీటి సదుపాయం వున్నప్పటికీ, కాల్వ చివరి భూములు వున్న గుర్ల, గరివిడి మరియు నెల్లిమర్ల మండలాల్లో సాగు నీరు పూర్తి స్థాయిలో రైతులకు అందలేదు. రైతులు తమకు దగ్గరలో గల నీటి వనరి ద్వారా కొంతవరకు పంటలకు సాగు నీరు సమకూర్చినప్పటికీ కొంత విస్తీర్ణం నీటి ఎద్దడి గురికావడం జరిగింది. ఈ విధంగా జిల్లాలో ఇప్పటివరకు చూసుకున్నట్లయితే 5600 ఎకరాల్లో వరి పంట పూర్తిగా ఎండిపోవడం అదేవిధంగా 71 ఎకరాల్లో ప్రతి పంట మరియు 90 ఎకరాల్లో రాని పంట పూర్తిగా ఎండిపోవడం జరిగింది. అదేవిధంగా మరి ఒక 24,000 ఎకరాల వరకు నీటి ఎద్దడిని ఎదుర్కుంటున్న పరిస్థితి ఉంది. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్ర వారీ నివేదిక తెప్పించుకొని,తెప, ప్రతి రోజు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరుగుతున్నది. ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందిన వెంటనే పంట నష్ట గణన రైతు వారీగా చేయడం జరుగుతుంది.

డాక్టర్ వై యస్ ఆర్ ఉచిత పంటల భీమా

అదేవిధంగా మన జిల్లా లో వరి, మొక్కజొన్న,ప్రత్తి మరియు జీడి మామిడి పంటకు డాక్టర్ వైయస్సార్ ఉచిత పంటల పథకం వర్తించడం జరిగింది. ఈ క్రాప్ నమోదు చేసుకొన్న ప్రతి రైతు పంటల భీమా పథకానికి అర్హుడు అవుతాడు. వరి పంటకు గ్రామాన్ని ఒక యునిట్ గాను, మొక్క జొన్న మండలం ఒక యునిట్ గాను, ప్రత్తి పంటకు జిల్లా ఒక యునిట్ గాను నిర్ణయించడం జరిగింది. ఈ మూడు పంటలకు దిగుబడిని అనుసరించి పంటల భీమా వర్తిస్తుంది. అనగా సాదారణ దిగుబడి కన్నా యెంత నష్టం జరిందో గణించి, భీమా శాతాన్ని నిర్ధారించడం జరుగుతుంది. జీడిమామిడి పంటకు వాతావరణ ఆధారిత భీమా వర్తిస్తుంది. ఈ భీమా కొరకు పంట కోత ప్రయోగాలు వ్యవసాయ శాఖ మరియు జిల్లా ప్రజాళిక శాఖ వారు నిర్వహించి, పంట దిగుబడులను నిర్ధారించి, ఇన్సురన్సు వర్తింప చెయ్యడం జరుగుతుందని, కనుక రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా సంయుక్త కలెక్టర్ కె మయూర అశోక్ తెలియజేయు చున్నారు.ఆలాగే ఈ విషయంలో ఏమైనా సందేహాలుంటే 8331056278 నెంబర్ కు సంప్రదించి మీ సందేహాలను నివారణ చేసుకోవచ్చును.

పార్కుల ఆధునికీకరణకు శంకుస్థాపన చేసిన మేయర్ హరి వెంకట కుమారి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరంలో ప్రజల ఆహ్లాదం కొరకు పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె 4వ జోన్ 28వ వార్డు పరిధిలోని నెహ్రూ నగర్ గ్రంథాలయం పార్కులో లోయల పార్కు, చిల్డ్రన్ పార్కు తదితర పార్కులలో పలు అభివృద్ధి పనులకు, నెహ్రూ నగర్ లో తారు రోడ్డు నిర్మాణానికి సుమారు రూ. 87.37 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు తూర్పు నియోజకవర్గం సమయకర్త , పార్లమెంట్ సభ్యులు వార్డ్ కార్పొరేటర్ పల్లా అప్పలకొండ తో కలిసి శంకుస్థాపన చేశారు.

ప్రజలకు ఆహ్లాదం కొరకు పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేం దుకు జగనన్న ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. పార్కులలో ఏం ఎస్ గ్రిల్స్ ,ప్రహరీ, ఆర్ సి సి సిట్టింగ్, పెయింటింగ్ పనులు ఫ్లోరింగ్, పిల్లల ఆడుకునేందుకు ఆట వస్తువులు మొదలైనవి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల భాగంగా నెహ్రూ నగరలో తారు రోడ్ నిర్మాణానికి కూడా శంకు స్థపన చేస్తామని, పనులు త్వరతగతిన పూర్తి చేసి నిర్ధయత సమయంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్ ను నగర మేయర్ ఆదేశించారు.

విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎం.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని ఆదేశాల మేరకు తూర్పు నియోజకవర్గంలో ప్రతి ప్రాంతాన్ని ఒక మోడల్ కాలనీగా ఆదర్భవంతంగా తీర్చిదిద్దుతామని, ఇప్పటికే విశాఖ నగరమేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు.

కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఈ ఈ సంతోష్ కుమార్, డి ఈఇవ్యనారాయణ, మత్స్యకార కార్పొరేషన్ వైస్ ఛైర్ పర్సన్ విజయ చంద్ర,వైస్సార్సీపీ నాయకులు 28 వార్డుఇంచార్జులు దుర్గారావు వైస్సార్ పార్టీ నాయకులు వెంకటరావు నెహ్రూ నగర్ కో లనీవాసులు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, వార్డు సచివాల సిబ్బంది సెక్రటరీలు ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

దీపావళి నాగుల చవితి ఎప్పుడంటే

రావికమతం, (విశాఖ సమాచారమ్): స్వస్తి శ్రీ శోభకృత్ నామ సంవత్సరం అశ్వయుజ మాసం బహుళ అమావాస్య ఆదివారం (12-11-2023) న మధ్యాహ్నం 1:51 నిముషాలకు ప్రారంభం మై మరుసటి రోజు (సోమవారం)మధ్యాహ్నం 2:20 నిముషాలు వరకు ఉన్నది. కావున ఆదివారం సాయంత్రం 5:25 నిముషాలు ఇంట్లో లక్ష్మి పూజ చేయడం కు 6 గంటలు దాటాక దివ్వెలు కొట్టడం కు బాగుంది.17:11:2023 శుక్రవారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు(లేదా) 9:30 నిముషాలు నుండి 11:30 వరకు నాగేంద్రుడు కు పూజ లు చేయడం కు పుట్టలో పాలు పోయడం కు మంచిది.

పరవాడలో వాకర్స్ ని సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే అదిప్

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ యూత్ ఫెడరేషన్ సభ్యులతో పెందుర్తి ఎమ్మెల్యే అన్ను రెడ్డి అదీప్ రాజు గురువారం ఉదయం బృందావన కాలనీ,ఆర్.కే. లేఔట్ లో వాకింగ్ చేస్తూ వారికి ఎదురౌతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏవిషయము తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ వైస్ ప్రసిడెంట్ ఆర్ ఆర్ నాయుడు ఎమ్మెల్యే తో కలసి వాకింగ్ చేస్తూ, పరవాడ మండలములోని గ్రామాల ప్రజలు ఫార్మాసిటీ మండలతయారీ కంపెనీలు గాలిలోనికి వదులుతున్న విషయవాయును పీల్చి ప్రజలు ఎదురుకొంటున్న సమస్యలగురించి, మరియు నిరుద్యోగ, కాలనీ డ్రైనేజి గురించి,కుమ్మరి కార్మికుల సమస్యల గురించి వివరించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ మా పార్టీ యొక్క " ప్రజా సామూహిక సాధికార బస్ యాత్ర 10 తేదీనుండి అనకాపల్లి లో ప్రారంభము కాబోతున్నది, మీరు చెప్పిన సమస్యలను మా కమిటి కి వివరించి తగిన పరిశ్కారము చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్కే వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబు పేరుతో ఐడుదలైన ఫేక్ లెటర్ ను షేర్ చేసిన నారా లోకేశ్

సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఏది నిజమో, ఏది అబద్ధమో తెల్చుకోలేని పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారు. ప్రతి రోజూ ఎన్నో ఫేక్ వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా టీడీపీ అధినేత చంద్రబాబు నంతకంతో ఉన్న ఒక ఫేక్ లెటర్ చక్కర్లు కొడుతోంది. ఈ నేపథ్యంలో టీడీపీ యువనేత నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. కుల, మత, ప్రాంత విభేదాలతో రెచ్చగొడుతూ సైకాలిక ఆనందం పొందే సైకో జగన్ కిరాయి మనుషులు చంద్రబాబు పేరుతో ఒక ఫేక్ లెటర్ వదిలారని ఆయన మండిపడ్డారు. ప్రజా విశ్వాసం కోల్పోయిన వైసీపీ ఫేక్ ఎత్తుగడల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైరల్ అవుతున్న ఫేక్ లెటర్ ను షేర్ చేశారు.

విశాఖ పోర్టు ఆదాయానికి అదానీ గండి

గ్రేటర్ విశాఖ బ్యూరో : ప్రజల సంపదను కొల్లగొట్టే, ప్రభుత్వ రంగ సంస్థల ఆదాయాన్ని దెబ్బతీసే దిశగా అదానీ గ్రూపు కేంద్రంలోని బిజెపితో అడ్డగోలు లాబీయింగ్‌కు పాల్పడుతోంది. గతంలో విశాఖ ఓడరేవులో బెర్తు తీసుకుని సంవత్సరాల తరబడి దాన్ని ఖాళీగా ఉంచేసి కార్గో వ్యాపారం చేయకుండా పోర్టు ఆదాయానికి రూ.వందల కోట్లు నష్టం తెచ్చిన ఈ గ్రూపును వైజాగ్ పోర్టు అధికారులు బెందరకు అనర్హునిగా ప్రకటించిన విషయం విదితమే. అదానీ గ్రూపు విశాఖ పోర్టుకు ఇతర రాష్ట్రాలతోగల 'గ్యారెంటీ కార్గో'ను దెబ్బతీసే చర్యలకు దిగింది. 40 ఏళ్లుగా విశాఖ పోర్టుకు తమిళనాడు విద్యుత్ బోర్డు నుంచి వెళ్తోన్న థర్మల్ కోల్ కార్గోను కేంద్రంతో అడ్డగోలు లాబీయింగ్ జరిపిఆర్డర్ మళ్లించి తన సొంత పోర్టు గంగవరానికి చేర్చుకున్నాడు. దీంతో, 2.5 మిలియన్ టన్నుల థర్మల్ కోల్ గంగవరం పోర్టుకు మళ్లిపోయింది. అదానీ ఇంకా పోర్టులో అడుగుపెట్టలేదనుకుని ఏమరుపాటుగా ఉన్న వైజాగ్ పోర్టు అధికారులకు ఇదొక రకంగా దొంగ దెబ్బే. ఇప్పటికి పోర్టు అధికారులు తేరుకుని హుటాహుటిన చెన్నరు బయల్దేరి తమిళనాడు ఎలక్ట్రిసిటీ బోర్డు ఉన్నతాధికారుల వద్ద గోడు

వెళ్లబోసుకున్నారు. గతంలో వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు ఏటా ఆరు మిలియన్ టన్నుల కోల్ ఆస్ట్రేలియా నుంచి వైజాగ్ పోర్టుకు వచ్చేది. దాన్ని అదానీ గంగవరం పోర్టు తన్నుకుపోయిన విషయం తెలిసిందే.

అదానీ వెనక ప్రధాని !

సుమారు 40 సంవత్సరాల నుంచి విశాఖ పోర్టును తమిళనాడు విద్యుత్ బోర్డు వ్యాపార భాగస్వామిగా చేసుకుని 'గ్యారెంటీ కార్గో'కు సహకారం అందిస్తోంది. ఒడిశా రాష్ట్రంలోని ఐబి వ్యాలీ నుంచి విశాఖకు రైలు మార్గంలో ఏటా 2.5 మిలియన్ టన్నుల థర్మల్ కార్గో వస్తోంది. దీన్ని కోల్ ఫీల్డు వారు తమిళనాడుకు సేల్ చేస్తారు. రైలు ర్యాకులలో ఇది అన్‌లోడు అవ్వడం అనవాయితీ. ఆ తర్వాత విశాఖ పోర్టు ద్వారా చెన్నరు, ట్యుటికోరన్‌కు ఈ థర్మల్ కోల్ వెళ్తుంది. ఎన్నారులో అన్‌లోడింగ్ చేస్తారు. రైలు మార్గంలో వచ్చే ఈ సరుకును విశాఖ పోర్టు సెబ్బంది అన్‌లోడింగ్ చేసి పోర్టు స్టాక్ యార్డుల్లో ఉంచి షిప్పుల్లోకి తరలించినందుకు ఆదాయం లభించేది. ఇది విశాఖ పోర్టుకు వచ్చే గ్యారెంటీ కార్గో. తద్వారా ఏటా రూ.70 కోట్లు ఆదాయం లభించేది. 2022-2023 సంవత్సరంలో తమిళనాడు ఎలక్ట్రిసిటీ బోర్డు నుంచి ఈ ఆర్డర్ విశాఖ పోర్టుకు రాలేదు. పోర్టు అధికారులు ఆరా తీయగా అదానీ అడ్డంపడి గంగవరం పోర్టుకు మళ్లించుకున్న విషయం తెలుసుకున్నారు.

ఉన్నతాధికారు లేమంటున్నారంటే !

మూడు రోజుల క్రితమే పోర్టు ట్రాఫిక్ డిపార్టుమెంట్, పోర్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారి కార్యాలయం సిబ్బంది చెన్నయికు వెళ్లి పరిస్థితిపై ఆరా తీశారు. థర్మల్ కోల్ సరుకు రవాణాకు విశాఖ పోర్టు రూ.190 వసూలు చేస్తుండగా, గంగవరం పోర్టు అంతకన్నా తక్కువకే చేస్తోందని విద్యుత్ బోర్డు అధికారులు చెప్పున్నారు.

జపాన్ నుంచి వైద్య బృందం

భారత్ లోని రాష్ట్రాలలో కేరళకు చాలా ప్రత్యేకత ఉంది. అక్కడి ప్రాంతాలు చాలావరకు ప్రకృతిలో మమేకం అయిపోయి ఉంటాయి. కేరళ ఆయుర్వేద వైద్యం ప్రపంచ దేశాలలో గుర్తింపు పొందింది. అలాంటి కేరళకు జపాన్ వైద్యులు కట్టగట్టుకుని వచ్చారు. ఓ సాధారణ ఆసుపత్రిలో 9ఏళ్ల ఏల్లాడికి జరిగిన వైద్యం గురించి తెలుసుకునేందుకు వారెంతో ఆసక్తిగా అక్కడికి వచ్చారు.కేరళ వైద్యుల వైద్యం గురించి తెలుసుకుని వారు ఆశ్చర్యపోతున్నారు. ఈ వైద్యుల రాకతో వివిధ దేశాల దృష్టి భారత్, కేరళ వైపుకు మళ్లింది. ప్రపంచ దేశాలనే ఆశ్చర్యపరిచిన ఈ సంఘటన ఏంటి? భారత్ వైద్యులు చేసిన అద్భుతం ఏంటి? పూర్తిగా తెలుసుకుందే..

ప్రపంచంలో ప్రజల ప్రాణాలను బలిగొనే చాలారకాల వైరస్ లు పుట్టుకొచ్చాయి. వాటిలో నిఫా వైరస్‌కూడా ఒకటి. నిఫా వైరస్ గబ్బిలాల ద్వారా సంక్రమిస్తుంది. జ్వరం, వాంతులు, కండరాల నొప్పి, తలనొప్పి వంటి సాధారణ లక్షణాలతో మొదలై మూర్ఛ, న్యుమోనియా, శ్వాస సంబంధ సమస్యలతో ఇది ప్రమాదకరంగా మారుతుంది. ఆ మధ్యకాలంలో నిఫా వైరస్ కేరళను వణికించింది. నిఫా వైరస్ సోకిన ఓ 9ఏళ్ల ఏల్లాడు చావుబ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండగా ఆ ఏల్లాడి తల్లిదండ్రులు చివరి ఆశగా కోజికోడ్ లోని ఆస్టర్ మిమ్స్ ఆసుపత్రిలో చేర్చారు. వెంటిలేటర్ మీద చివరి గడియలు లెక్కపెడుతున్న ఈ ఏల్లాడికి మిమ్స్ వైద్యులు చికిత్స అందించారు. వైద్యుల కృషి ఫలితంగా ఏల్లాడు ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. ప్రపంచంలో నిఫా వైరస్ సోకి ప్రాణాలతో బయటపడటం ఎక్కడా జరగలేదు. ఈ వైరస్ కు చికిత్స చేసి రోగిని బ్రతికించడం ప్రపంచంలో ఇదే మొదలు. ఇదే విషయం అంతర్జాతీయ మీడియాలో ప్రచురణ కాగా ఈ వార్త చూసిన జపాన్ వైద్యులు ఆశ్చర్యపోయారు.

భారత్ లోని రాష్ట్రాలలో కేరళకు చాలా ప్రత్యేకత ఉంది. అక్కడి ప్రాంతాలు చాలావరకు ప్రకృతిలో మమేకం అయిపోయి ఉంటాయి. కేరళ ఆయుర్వేద వైద్యం ప్రపంచ దేశాలలో గుర్తింపు పొందింది. అలాంటి కేరళకు జపాన్ వైద్యులు కట్టగట్టుకుని వచ్చారు. ఓ సాధారణ ఆసుపత్రిలో 9ఏళ్ల ఏల్లాడికి జరిగిన వైద్యం గురించి తెలుసుకునేందుకు వారెంతో ఆసక్తిగా అక్కడికి వచ్చారు.కేరళ వైద్యుల వైద్యం గురించి తెలుసుకుని వారు ఆశ్చర్యపోతున్నారు. ఈ వైద్యుల రాకతో వివిధ దేశాల దృష్టి భారత్, కేరళ వైపుకు మళ్లింది.

ఆరుమందితో కూడిన జపాన్ వైద్య బృందం భారత రాయబార కార్యాలయం ద్వారా కేరళకు చేరుకుంది. కేరళ వైద్యులు నిఫా వైరస్ కు అందించిన చికిత్స, వారు ఆరోగ్య కార్తకర్తలకు వ్యాధి సోకకుండా తీసుకున్న జాగ్రత్తలు, వ్యాధి నివారణ కోసం వారు అవలంభించిన మార్గాలు, వేగవంతమైన పరీక్షల నిర్వాహణ, తక్షణ చర్యలు, ఆసుపత్రిలో ఐసోలేషన్ గది మొదలైనవన్నీ జపాన్ వైద్యులు అడిగి తెలుసుకున్నారు . 9ఏళ్ళ ఏల్లాడు నిఫా వైరస్ నుండి కోలుకోవడానికి జరిగిన చికిత్స ఆ ఏల్లాడి రిపోర్టులు మొదలైనవన్నీ పరిశీలించారు. కేరళ వైద్యులను జపాన్ కు పచ్చి అక్కడి వైద్యవిధానాలను పరిశీలించాల్సిందిగా ఆహ్వానించింది.

ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో .....!? అవసరం

(రాజకీయ పార్టీల చరిత్ర)

సెల్: 8522825622 నూకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

1950 లో రష్యా, చైనా దేశాల కమ్యూనిస్టుల మధ్య చీలిక రావడంతో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాలో కూడా రెండు గ్రూపులు ఏర్పడ్డాయి.

తర్వాత 1962లో చైనా మనదేశంపై దురాక్రమణచేసి కొంత భూభాగాన్ని ఆక్రమించుకోవడంతో యుద్ధం అనివార్యమైంది. ఈ సందర్భంలో కూడా కమ్యూనిస్టులలో ఒక వర్గం బహిరంగంగా చైనాకు మద్దతుగా నిలిచింది. దీనితో దేశంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా రెండుగా చీలిపోయింది.

కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) CPI(M)/CPIM/CPM దేశప్రయోజనాలను ప్రక్కనపెట్టి చైనాను సమర్థించే వర్గం కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) CPI(M)గా 1964 నవంబర్ 7వ తేదీన కలకత్తాలో ఏర్పడింది.

రష్యా కమ్యూనిస్టులను సమర్థించే వర్గం సి.పి.ఐ. గా మిగిలిపోయింది. భారత కమ్యూనిస్టు పార్టీలో ఇదే పెద్ద చీలిక.

జవహర్‌లాల్ నెహ్రూప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సోవియట్ రష్యాతో సన్నిహిత సంబంధాలను మరియు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేసింది. దీని కారణంగా సోవియట్ ప్రభుత్వం భారత కమ్యూనిస్టులను కాంగ్రెస్ ప్రభుత్వాలకు సహకరించాలని కోరింది. ఈ రకంగా సి.పి.ఐ. రష్యా అనుకూల వర్గంగా ప్రభుత్వానికి సహకరించింది.

ఇది నచ్చని వర్గం మార్క్సిస్ట్ వర్గం CPI(M) గా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు ప్రారంభించింది. దీనితో నాటి ప్రభుత్వం కేరళ, పశ్చిమ బెంగాల్, బిహార్ రాష్ట్రాలలో కార్యకర్తలను అరెస్టులు చేసి నిర్బంధించింది.

పశ్చిమ బెంగాల్‌లో 1970లో జరిగిన ఎన్నికల్లో CPI(M) జ్యోతి బసు నాయకత్వంలో ఘనవిజయం సాధించింది. అప్పటి నుండి 23 సం..లు ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఆయన తరువాత బుద్ధదేవ్ భట్టాచార్య 11 సం..లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. సుదీర్ఘకాలం అంటే 34 సం..లు కమ్యూనిస్టు ప్రభుత్వం కొనసాగింది. అదే విధంగా కేరళలో లెఫ్ట్ కూటమి కూడా దీర్ఘకాలం అధికారంలో కొనసాగింది.

CPI(M) కి అనుబంధంగా అనేక విభాగాలు సంఘటిత, అసంఘటిత రంగాలలో విద్యార్థి, యువజన, కార్మిక, మహిళా విభాగాలలో ప్రముఖంగా పనిచేస్తున్నాయి. 1. స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.ఎఫ్.ఐ.), 2. ట్రైబల్ స్టూడెంట్స్ యూనియన్, 3. డెమోక్రెటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, 4. ట్రైబల్ యూత్ ఫెడరేషన్, 5. ఆలిండియా డెమోక్రెటిక్ ఉమెన్స్ అసోషియేషన్ (ఐద్వ), 6. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సి.ఐ.టి.యు.), 7. ఆలిండియా కిసాన్ సభ, 8. ఆలిండియా అగ్రికల్చరల్ వర్కర్స్ యూనియన్. ఇవే కాక అన్ని వర్గాలు, వృత్తులు, వ్యాపారుల కోసం ప్రత్యేక యూనియన్‌లను, ఉపాధ్యాయ సంఘాలను స్థాపించి, హక్కుల కోసం ఉద్యమాల బాట పయనిస్తున్నారు.

1964 లో తొలిసారి ముక్కలైన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా 1980లో తిరిగి శ్రీమతి రోజా దేశ్‌పాండే నాయకత్వంలో అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ (ఎ.ఐ.సి.పి.) గా చీలిపోయింది. తరువాత తిరిగి 1989వ సం.లో యునైటెడ్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యు.సి.పి.ఐ.) గా కామ్రేడ్ మోహిత్ సేన్, రమేష్ సిన్హాల నాయకత్వంలో ఆలిండియా కమ్యూనిస్టు పార్టీని, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ పంజాబ్‌లను కలుపుకొని ఏర్పడింది.

కమ్యూనిస్టు పార్టీలు ఎందుకు ప్రజాభిమానానికి దూరమయ్యాయి?

మనదేశంలో సంఘటిత, అసంఘటిత రంగాలలో ఉన్న అన్ని వర్గాల ప్రజలందరిని చేరదీసి, వారి సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయి నుండి, గ్రామ స్థాయి వరకు కూడా అనేక సంఘాలను కమ్యూనిస్టు పార్టీలకు అనుబంధంగా, ధృడంగా ఏర్పరచి, వారి తరుపున ఉధృతంగా పనిచేస్తున్నాయి. ప్రజా హక్కుల సంఘాలు, మానవ హక్కుల సంఘాలు, పౌర సంఘాలలో ఎక్కువగా కమ్యూనిస్టు సిద్ధాంతాల ఆధారంగా కమ్యూనిస్టు పార్టీలచే ఏర్పాటు చేసినవే.

అదేవిధంగా కార్మిక, శ్రామిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన, మహిళా సంఘాలతో పాటు బలహీన వర్గాలకు చెందిన అన్ని రకాల వృత్తులకు సంబంధించిన సంఘాలు దేశంలోను, మన రాష్ట్రంలోను బలంగా పనిచేస్తున్నాయి.

ఈ సంఘాల ద్వారా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడంలోను అలాగే ప్రైవేటీకరణకు, ప్రైవేటు భాగస్వామానికి, పారిశ్రామికీకరణకు, ప్రైవేటు సంస్థలకు వ్యతిరేకంగా పనిచేయడంలో సఫలీకృతమయ్యాయి. ఈ ఉద్యమాల ద్వారా ఆ రంగాలలో పనిచేస్తున్న వారికి మాత్రమే వ్యక్తిగత ప్రయోజనాలు చేకూరుతున్నాయి తప్పిస్తే విస్తృతమైన సామాజిక, ప్రాంత అభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధికి, ఆ సంస్థల అభివృద్ధికి ఏ మాత్రం దోహదపడటం లేదు. అదే విధంగా ఆ సంఘాల మనుగడకోసం మాత్రమే కాకుండా, దానిపై ఆధారపడే వర్గాన్ని కూడా తయారుచేసి, వారిపోషణకు కూడా ఈ సంఘాలే బాధ్యత వహించడం ద్వారా అందులోని సభ్యులే ఆ సేవలను కొనుక్కున్నట్లుగా మారడం కారణంగా ఆ సంఘాలపై సానుభూతి పోతోంది. తద్వారా కమ్యూనిస్టు పార్టీలు బలహీన పడ్డాయి.

అదే విధంగా మన దేశంలో కమ్యూనిస్టు పార్టీల నాయకుల్లో విచిత్రమైన మనస్తత్వం నెలకొంది. విదేశాల్లో వున్న కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఎంతనిరంకుశంగా వ్యవహరించినా, వారిని సమర్థిస్తూ, మన దేశంలో ఎంత ప్రజాస్వామ్యయుతంగా ప్రభుత్వాలు వ్యవహరించినా కూడా మానవ హక్కుల ఉల్లంగన జరుగుతోందని విమర్శలకు దిగుతూవుంటారు. ఈరకమైన ధోరణికూడా కమ్యూనిస్టులపై ప్రజాభిమానం పోవడానికి ఒక కారణం.

(మిగతా రేపటి సంచికలో)

ప్రథమ స్థాయి తనిఖీ సజావుగా జరిగింది

15వ తేదీన బిఎల్‌ఏలతో సమావేశం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అన్ని రాజకీయ పార్టీల సహకారంతో ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి తనిఖీ సజావుగా జరిగిందని, సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల సహకారం తో ఇప్పటివరకు బూత్ స్థాయిలో ఓటర్ల నమోదు సవరణ విజయవంతంగా జరిగిందన్నారు.

ఈనెల 15వ తేదీన నియోజకవర్గం లోని ఒక బి ఎల్ ఏ చొప్పున జిల్లా లోని అన్ని నియోజకవర్గాల ఓటర్ల జాబితా గూర్చి సమీక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. ఇంకా ఏమైనా లోపాలు ఉంటే నియోజకవర్గ ఓటరు జాబితాలకు సంబంధించి సమస్యలను ఆ నియోజకవర్గానికి చెందిన ఒక బి ఎల్ ఏ తెలియజేయాలన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించడం జరుగుతుందన్నారు. కాబట్టి నియోజక వర్గం ఓటర్ల సవరణ ప్రక్రియ లో ఎవరికైనా అనుమానాలు తలెత్తితే పరిష్కరించుకోవచ్చు అన్నారు.

ఈ సమావేశంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి, డిటి రవికుమార్, ఎస్.ఏ.తులసీరామ్. వివిధ రాజకీయ పార్టీల నాయకులు బి. శ్రీనివాసరావు (టిడిపి) ఎస్.వి.వి. రామచంద్రరావు (బి.ఎస్.పి) కే.హరినాథ్ బాబు (ఆమ్‌ఆద్మీ) పి. నాగేశ్వరరావు (బిజెపి) ఐ.ఆర్.గంగాధర్ (కాంగ్రెస్) తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో నాలాలో పడి బాలుడి మృతి

విజయవాడ వన్‌టౌన్: విజయవాడ నగరపాలక సంస్థలో అధికారుల నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. నాలాలపై మెష్‌లు ఏర్పాటు చేయని కారణంగా ఓ బాలుడు ప్రమాదవశాత్తు అందులోని పడి మృతి చెందాడు. విజయవాడ 56వ డివిజన్ పాత రాజరాజేశ్వరి పేటలో ఈ ఘటన జరిగింది. అష్రఫ్ (5) అనే బాలుడు బుధవారం ఆడుకుంటూ ఇంటిపక్కనే ఉన్న పెద్ద నాలాలో పడి మృతి చెందారు. ఈ విషయం తెలియని తల్లిదండ్రులు బాలుడి ఆచూకీ కోసం తీవ్రంగా వెతికారు. రాత్రి 10 గంటల ప్రాంతంలో 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

బాలుడి ఇంటి ప్రాంతాల్లోని సీసీ కెమెరాలు పరిశీలించగా పోలీసులకు ఎక్కడా ఆచూకీ కనిపించలేదు. దీంతో ఇంటిపక్కన ఉన్న నాలాలోనే పడి ఉంటాడనే అనుమానంతో చుట్టపక్కల ఇవాళ వెతికారు. ఇంటికి కొద్దిదూరంలో నాలాలో బాలుడి మృతదేహాన్ని గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాలుడి మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

మహాసేన రాజేష్ పై టీవీ9 రజినీకాంత్ పెట్టిన కేసులను ఖండించిన దళిత నాయకులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ పై టీవీ 9 రజినీకాంత్ తప్పుడు కేసు పెట్టడాన్ని ఖండిస్తూ దళితులకు వ్యతిరేకంగా దళితుల్ని అణచివేసే విధంగా రాజ్యాంగాన్ని పరిహాసం చేసే విధంగా రజినీకాంత్ రాజేష్ ని అణచివేయాలని చూస్తున్నాడు.దీనిపై . టిడిపి .రాష్ట్ర. ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి. సబ్బవరపు గణేష్. గురువారం అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి మోహన్ రావుకు ఫిర్యాదు చేశారు .రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వచ్చిన్నప్పటి నుండీ ప్రశ్నించే దళితుల గొంతుకను అణిచివేయడమే లక్ష్యంగా దళిత నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా ఎస్సీలకు కల్పించిన 27 సంక్షేమ పథకాలను నిలిపివేసి నందుకు ముందు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై కేసుల నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళితులపై దమనకాండను చూసి కూడా వైకాపా దళిత మంత్రులు స్పందించకపోవడం వారు దళిత జాతికి తీరని ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు తోటాడ విజయ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మైలపల్లి పోతు రాజు,నియోజకవర్గ ఎస్సీ సెల్. ఆర్గనైజింగ్ సెక్రటరీ. బెల్లాన శ్రీనివాస రావు, 83వ వార్డు ఉపాధ్యక్షులు సిమిటి రామకృష్ణ.. శేఖర్ మంత్రి బాబు. నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుప్పాక రాజు, ఎస్. భానుచందర్ (అఖి) మరియు. అధిక సంఖ్యలో ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

13న స్పందన రద్దు

విజయనగరం: దీపావళి సందర్భంగా ఈ నెల 13వ తేదీ సోమవారం ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో, ఆ రోజు కలెక్టరేట్‌లో జరగాల్సిన స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎస్‌డి అనిత తెలిపారు. ఆర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె ఒక ప్రకటనలో కోరారు.

సామాజిక సాధికార యాత్రకు 84వ వార్డు నుండి ర్యాలీగా బయలుదేరిన ప్రజలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సామాజిక సాధికార బస్సు యాత్రకు 84 వ వార్డు ఇంచార్జ్ కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో కోట్ని వీధి నుండి పెద్ద ఎత్తున వార్డు ప్రజలతో పార్టీ కార్యకర్తలతో పలు సంస్కృతి కార్యక్రమాలతో ఎన్టీఆర్ స్టేడియం లో జరుగు సామాజిక సాధికార బస్సు యాత్రకు చేరుకున్నారు. వైయస్ జగన్ మల్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజల కోరుకుంటున్నారని కోరుకొండ రాఘవ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పులి వేషాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

కోరుకొండ రమేష్, కోరుకొండ మునిస్వామి, మొగలపల్లి రవితేజ, అప్పికొండ రవిశంకర్, కేసిరెడ్డి ప్రసాద్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు 20 ప్రశ్నలతో గంటా బహిరంగ లేఖ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నిన్నటి వరకు 'మా నమ్మకం నువ్వే జగన్' అని అన్న ప్రజలు ఇవాళ 'నిన్ను నమ్మం జగన్' అని అంటున్నారని తెదేపా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈ రాష్ట్రానికి జగన్ ఎందుకు వద్దో చెప్పడానికి సవాలక్ష కారణాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం జగన్‌కు ట్విటర్ వేదికగా 20 ప్రశ్నలతో కూడిన బహిరంగ లేఖ రాశారు. "గడపగడపకూ వైకాపా అన్నారు. గడపగడపలో అవమానంతో వెనుదిరిగారు. ఇప్పుడు 'వై ఏపీ నీడ్స్ జగన్' అనే కొత్త పల్లవి అందుకున్నారు. ప్రజలు 'ఏపీ హేట్స్ జగన్' అనే స్వరం అందుకున్నారు. 'వద్దు వద్దు ఈ జగన్.. మళ్లీ మాకొద్దు ఈ జగన్' అనే నినాదంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రాన్ని మీ మూర్ఖపు పాలనతో అధోగతిపాలు చేసి.. అగమ్య గోచరంలోకి నెట్టేసినందుకా.. ఈ రాష్ట్రానికి మీరు అవసరం..? నవరత్నాలు నవమోసాలు గా చేసి ఏ ఒక్క రత్నాన్ని కూడా సక్రమంగా అమలు చేయనందుకా ఈ రాష్ట్రానికి మీరు అవసరం? ఈ 20 ప్రశ్నలకు జగన్ రెడ్డి, మంత్రులు, సలహాదారులు.. మీలో ఎవరైనా సమాధానం చెప్పగలరా?" అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

ఇందుకేనా ఏపీ నీడ్స్ జగన్..

1. రైతు భరోసా: రూ.50వేలు ఇస్తానని హామీ ఇచ్చి రూ.37,500కు కుదించారు. రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, డ్రిప్ ఇరిగేషన్ వంటి పథకాలు రద్దు చేసి రూ.2 లక్షలు నష్టం చేసినందుకా వై ఏపీ నీడ్స్ జగన్?

2. అమ్మఒడి: అమ్మఒడికి రూ.13వేలు ఇచ్చినాన్న బుడ్డీలో రూ.70 వేలు కొట్టేస్తున్నారు. MTF, RTF స్కాలర్ షిప్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి పథకాలను రద్దు చేసినందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

3.పెన్షన్లు: చంద్రన్న రూ.1800 పెంచగా.. జగన్ రెడ్డి రూ.750 ఇచ్చారు. అధికారంలోకి వస్తే రూ.3 వేల పెన్షన్ హామీపై మాట తప్పారు. ఏటా పెంపు హామీపై మడమ తిప్పినందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

4. పేదలందరికీ ఇళ్లు : సెంటు పట్టా పేరుతో పేదల్ని అప్పుల పాల్జేశారు. భూమి కొనుగోలులో రూ.7 వేల కోట్లు వైకాపా నేతలు మింగేశారు. ఓటీఎస్ పేరుతో ఒక్కొక్కరి నుంచి రూ.10వేల నుంచి రూ.40 వేల చొప్పున బలవంతంగా వసూల్ చేసినందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

5. ఫీజు రీయింబర్స్‌మెంట్: చంద్రన్న 16 లక్షల మందికి ఇచ్చారు. జగన్ రెడ్డి 7 లక్షల మందికి కోత కోసి 9 లక్షల మందికే ఇస్తున్నారు. చంద్రన్న ఒకే విడతలో ఇస్తే.. జగన్ రెడ్డి నాలుగు విడతలతో మోసం చేసినందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

6. మద్య నిషేధం: రూ.2 లక్షల కోట్లకు పైగా మద్యం అమ్మి పేదలను కొల్లగొట్టారు. రూ.లక్ష కోట్లు కమిషన్లుగా దండుకున్నారు. మద్య నిషేధంపై మాట తప్పి మహిళల మాంగళ్యాలను తెంచుతున్నందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

7. జలయజ్ఞం: కృష్ణా గోదావరి జలాలపై హక్కుల్ని కేంద్రానికి, తుంగభద్రపై హక్కుల్ని కర్ణాటకకు తాకట్టు పెట్టారు. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరాన్ని దెబ్బతీసి నదుల అనుసంధానానికి గండికొట్టారు. రాష్ట్రాన్ని కరవు రక్కసికి బలిపెట్టారు. ఈ ఏడాది 34 లక్షల ఎకరాల్లో సాగు తగ్గిపోయినందుకా చేసినందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

8. ఆరోగ్యశ్రీ: రూ.1400 కోట్లకు పైగా బకాయిలు పెట్టడంతో ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేసేందుకు నెట్ వర్క్ ఆస్పత్రులు నిరాకరిస్తున్నాయి. 104, 108 అంబులెన్సులు అక్కరకు రాని చుట్టాలైనందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

9. ఆసరా: ఆసరా కింద మొండి బకాయిలున్న 25% మందికే లబ్ధి. సకాలం 75% మందికి జగన్ రెడ్డి టోకరా వేశారు. చంద్రన్న పాలనలో డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ ద్వారా ఒక్కో మహిళకు రూ.20 వేల వరకు లబ్ధి పొందారు. 45 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పెన్షన్ ఇచ్చి ఉంటే రూ.1.80 లక్షల చొప్పున లబ్ది కలిగేది. హామీకి తిలోదకాలిచ్చి రూ.75వేలు అంటూ ఒక్కో మహిళకు రూ.1.05 లక్షలు ఎగ్గొట్టినందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

10. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయి, ఎర్రచందనం దోపిడీ చేసి రూ.3.5 లక్షల కోట్లు కొల్లగొట్టి.. పేదవాడికి పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధమే అంటున్న మీరు.. దేశంలోని ముఖ్యమంత్రులు అందరికంటే ధనవంతుడైనందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

11. ప్రశ్నించిన పౌరులు, మీడియా, ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు, జైలు నిర్బంధాలు, హత్యలు, రాజ్యాంగ హక్కులు కాలరాస్తూ టెర్రిస్టు పాలన చేస్తూ.. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా చేసి రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేసినందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

12. రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ ద్వారా చంద్రబాబు గారి పాలనలో ఒక్కో రైతు రూ.1,15,000 లబ్ది పొందగా.. వాటిని రద్దు చేసి రైతు భరోసా పేరుతో రూ.37,500 ఇచ్చి దగా చేసినందుకా... ఎక్కువ అప్పులున్న రైతు కుటుంబాల్లో ఏపీ దేశంలో మొదటి స్థానంలో ఉంది. ఒక్కో రైతు కుటుంబంపై సగటున రూ.2,45,554 అప్పు ఉన్నట్లు జాతీయ గణాంక సర్వేలో ఏపీని మొదటి స్థానంలో నిలిపినందుకా.. రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలో 3వ స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఉందని NCRP రిపోర్టులో తేలినందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

13. ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో ఈ నాలుగేళ్ల ఎనిమిది నెలల పాలనలో ఒక్కో కుటుంబంపై రూ.8,25,549/- అదనపు భారం మోపినందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

14. ఉచిత ఇసుక విధానం రద్దు చేసి, నాలుగు రెట్లు ఇసుక రేట్లు పెంచి, భవన నిర్మాణ రంగాన్ని కుప్పకూల్చి 125 వృత్తులు, వ్యాపారాల్ని దెబ్బతీశారు. 30 లక్షల భవన నిర్మాణ కార్మికులు ఉపాధిని పోగొట్టినందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

15. ప్రత్యేక హెూదా ను.. విశాఖ రైల్వే జోన్ ను.. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను కేసులు భయంతో కేంద్ర వద్ద రాష్ట్రాన్నీ తాకట్టు పెట్టినందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

16.అన్న క్యాంటీన్లు, పసుపు-కుంకుమ, నిరుద్యోగ భృతి, చంద్రన్న భీమా, పండుగ కానుకలు లాంటి 120 పైగా సంక్షేమ పథకాలు రద్దు చేసి పేదోడి పొట్ట కొట్టినందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

17. 8 సార్లు కరెంటు ఛార్జీలు పెంచారు. 4 సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచారు. ప్రతి సంవత్సరం 15% ఆస్థి పన్ను పెంచుకుంటూ పోతూ పేదోడి నడ్డి విరిచినందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

18. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తానని మాట తప్పి యువతకు ఉద్యోగ కల్పన చేయకుండా, ప్రతి ఏడాదీ జాబ్ క్యాలెండరని నమ్మించి.. ఆశతో ఎదురు చూపులు చూసి యువత విసిగి ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వలస వెళ్లేలా చేసినందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

19. చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్న సంస్థల్ని వెంటాడి వేధించి రాష్ట్రం నుంచి తరిమేసి మీ రివర్స్ పాలనతో రాష్ట్రాన్ని నాశనం చేసినందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

20. తన దోపిడీని ఎదుటి వారికి అంటగట్టి చెప్పిన అబద్ధమే వంద సార్లు చెప్పడం తన నైజంగా మార్చుకున్నాడు జగన్మోహన్ రెడ్డి.. తాను 16 నెలలు జైలులో ఉన్నాడు కాబట్టి... లేని కేసులో చంద్రబాబును జైల్లో పెట్టి పైశాచికానందం పొందినందుకా వై ఏపీ నీడ్స్ జగన్...?

ఈ రాష్ట్రానికి మీరు వద్దని చెప్పడానికి ఇంకా సవాలక్ష కారణాలు ఉన్నాయని, మీరు ఈ రాష్ట్రానికి అవసరం లేదనడానికి ఇంతకంటే ఏం రుజువులు కావాలి జగన్మోహన్ రెడ్డి అని గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు.

ఆర్థిక సహాయం చేసిన విఎస్ఆర్ ఫ్యామిలీ

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): తగరపువలస రాజవీధి వాస్తవ్యులు తాళాబత్తుల సూరిబాబు తగరపువలస ఏరియాలో ఏ వివాహమైన శతమానాలు ఈ వ్యక్తి చేతుల మీదుగా ఇస్తారు ఈయనకి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు అతనికి కడపులో ఆపరేషన్ చేశారు అందువలన ఈయన ఆర్థికంగా ఇబ్బంది పడుతూవిఎస్ఆర్ ఫ్యామిలి గ్రూపు వ్యవస్థాపకులు వెంపాడ శ్రీనివాసరెడ్డి ని సంప్రదించారు వెంటనే తమ కుటుంబ సభ్యులు అందరు 100/- చొప్పున కలెక్ట్ చేసి 15000/- వెంపాడ వెల్ఫేర్ సొసైటి చెక్ రూపంలో ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది కార్యక్రమంలో గోపి , రమేష్ , రాము , శ్రీను , ఈశు పాల్గొన్నారు.

ఛత్తీస్‌గఢ్ మంత్రి కాన్వాయ్‌పై రాళ్లదాడి

రాయ్‌పుర్: అసెంబ్లీ ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో కొన్ని ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నవంబర్ 7న జరిగిన తొలిదశ ఎన్నికల సమయంలో పలుచోట్ల మావోయిస్టులు రెచ్చిపోగా.. తాజాగా రాష్ట్ర మంత్రి కాన్వాయ్‌పై రాళ్లదాడి జరిగింది. మంత్రి గురు రుద్రకుమార్ ప్రయాణిస్తున్న వాహన శ్రేణిపై గుర్తుతెలియని దుండగులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో మంత్రి ప్రయాణిస్తున్న వాహనంతోపాటు మరో వాహనం దెబ్బతింది. గురు రుద్రకుమార్ ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకోగా.. ఆయన సిబ్బందికి మాత్రం స్వల్పగాయాలైనట్లు పోలీసులు వెల్లడించారు.

ఛత్తీస్‌గఢ్‌లోని అహివారా ఎమ్మెల్యేగా ఉన్న గురు రుద్రకుమార్.. ఈసారి మాత్రం నవాగఢ్ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి బరిలో నిలిచారు. నవాగఢ్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న గురుదయాళ్ సింగ్ బంజారేకు టికెట్ తిరస్కరించిన కాంగ్రెస్ అధిష్ఠానం.. రుద్రకుమార్‌ను అక్కడ బరిలో నిలిపింది. ఈ క్రమంలోనే రుద్రకుమార్ స్థానికంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం తిరుగు ప్రయాణంలో ఝాల్ గ్రామం వద్దకు చేరుకున్న ఆయన కాన్వాయ్‌పై గుర్తు తెలియని దుండగులు రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ ప్రమాదంలో మంత్రి సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని బెమెతారా ఎస్పీ భావనా గుప్తా వెల్లడించారు.

ఇదిలాఉంటే, 90 అసెంబ్లీ స్థానాలున్న ఛత్తీస్‌గఢ్‌లో నవంబర్ 7న తొలిదశలో 20 స్థానాలకు పోలింగ్ పూర్తయ్యింది. మిగతా 70 స్థానాలకు నవంబర్ 17న రెండోదశలో పోలింగ్ జరగనుంది. తొలిదశ అసెంబ్లీ స్థానాల్లో ఎక్కువగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలే ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా భారీ సంఖ్యలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

12 వ వార్డు లో ఓటరు వెరిఫికేషన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ తూర్పు నియజకవర్గం 12 వ వార్డు psno 35 అంబేడ్కర్ నగర్ లో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గారంటీ మరియు ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం వార్డు ఇంఛార్జి ఒమ్మి అప్పలరాజు అధ్వర్యంలో జరిగినది వార్డు అధ్యక్షుడు గాడిసత్య0 పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓమ్మి పోలారావు, దువ్వి తాతారావు,దనాల ఈశ్వరరావు, రామకృష్ణ, గణపతిరావు, అనుంపల్లి ఈశ్వరరావు,గుమ్మ విజయ, నాయుడు, పాల్గొన్నారు.

చేతి బోరు ప్రారంభించిన అక్కరమాని రామునాయుడు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): తగరపువలస జీవీఎంసీ 1వ వార్డు కార్పొరేటర్ అక్రమాని రామునాయుడు చేతుల మీదుగా చేతిబోరు గురువారం ఓపెనింగ్ చేశారు దీనికి ముఖ్య కారణం వార్డు ప్రజలు మంచినీరు కోసం ఇబ్బంది పడుతున్నారని మహిళలు అందరూ వార్డు ప్రెసిడెంట్ వెంపాడ రమణ తో చెప్పడంతో ఆయన వెంటనే స్పందించి ఈ యొక్క బోరును వేయటం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు కుమిలి సూర్యనారాయణ, పందిరి విజయకుమార్, పిల్ల బాలాజీ, సోమి అప్పలరాజు, తమ్మిన కూర్మారావు మరియు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

ప్రజలు జీవితాల్లో వెలుగులు నింపాలి అంటే జగనన్నే కావాలి : అవంతి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు ముఖ్య అతిథిగా ఘనంగా నిర్వహించడం జరిగింది.

కార్యక్రమం లో భాగంగా అవంతి చేతులు మీదుగా వైసిపి పార్టీ జెండా ను ఆవిష్కరించడం జరిగింది.

అనంతరం మా నమ్మకం నీవే జగనన్న అనే నినాదంతో ఈ నాలుగు ఏళ్ళలో 4వ వార్డు లో సంక్షేమం అభివృద్ధి క్రింద అందించిన వివరాలను ప్లేక్సీ రూపంలో అవిష్కరించిన దానిని అవంతి శ్రీనివాస రావు , బాలరాజు గారి చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది.

అనంతరం రాష్ట్రానికి జగనన్న ఎందు కు కావాలి అనే విషయాన్ని అవంతి శ్రీనివాసరావు ప్రజలతో మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు - జీవియంసి వార్డు వైసిపి శ్రేణులు - సచివాలయం కన్వినర్ లు గృహ సారథులు - కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్మీ ఊద్యోగి పట్ల నిరంకుశంగా ప్రవర్తించిన 4గురు పోలీసులను సస్పెండు చేసిన ఎస్పీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో తేది.07.11.2023 న ఉదయం 9:30 గంటల సమయంలో పరవాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది అయిన ఉమెన్ పి.సి-710, బి.శోభ మరియు పిసి-3553 ఎం.ముత్యాల నాయుడు కలిసి పోలీస్ యూనీఫార్మ్ లో పరవాడ సంతబయలు జంక్షన్ వద్ద ప్రజల యొక్క మొబైల్ ఫోన్లలో ప్రజలకు అత్యవసర సమయములో ఉపయోగపడేలా దిశా యాప్ డౌన్లోడ్ కార్యక్రమం చేస్తూ ఉండగా ఇంతలో ఇండియన్ ఆర్మీలో 52 బెటాలియన్, రాష్ట్రీయ రైఫిల్స్ లో నాయక్ గా పని చేస్తున్న సయ్యద్ అలీముల్లా అను వ్యక్తి తన స్వగ్రామమైన ఎలమంచిలి మండలం, రేగుపాలెం గ్రామం వెళ్ళుటకు సంత బయలు జంక్షన్ వద్ద బస్సు కోసం వేచి చూస్తుండగా, సదరు పోలీస్ సిబ్బంది సైనికుడి యొక్క మొబైల్ ఫోన్లలో దిశ యాప్ డౌన్లోడ్ చేయమని కోరగా అతని మొబైల్ ఫోన్లో యాప్ డౌన్లోడ్ చేస్తుండగా యాప్ కు సంబంధించి ఓటిపి నెంబర్ జనరేట్ అవ్వడంతో పోలీస్ సిబ్బంది సదరు ఓటిపిని నోట్ చేసుకోగా అంతటా ఆర్మీ ఉద్యోగి ఓటిపి ఎందుకు నోట్ చేసుకుంటున్నారు అసలు మీరు పోలీసు లేనా లేదా దొంగపోలీసులా మీ ఐడి కార్డు చూపించమని అడగడంతో సదరు పోలీస్ సిబ్బంది మేము ఐడి కార్డు తీసుకురాలేదు మీరు పోలీస్ స్టేషన్ కు వస్తే ఐడి కార్డు చూపిస్తామని తెలియజేయడం జరిగినది.

అంతట ఆర్మీ ఉద్యోగి తన యొక్క ఐడి కార్డు ను పోలీసు సిబ్బందికి చూపిస్తూ మీ ఐడి కార్డు చూపించమని కోరడం జరిగినది. దీనికి ఆగ్రహించిన పోలీస్ సిబ్బంది అతనిని పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లడానికి ప్రయత్నించగా సదరు వ్యక్తి పోలీస్ సిబ్బందితో పెనుగులాడి నేనేమీ తప్పు చేయలేదు పోలీస్ స్టేషన్ కు రానని ప్రతిఘటించగా అంతట పోలీసులు ఇద్దరు తమ పోలీస్ స్టేషన్ కి ఫోన్ చేయగా మరి ఇద్దరు పోలీస్ సిబ్బంది హెచ్.సి-3567 ఎ.దేవళ్ళు పి.సి-3489 పి.రమేష్ అక్కడకు రాగా పై నలుగురు పోలీస్ సిబ్బంది కలిసి సదరు వ్యక్తిని బలవంతంగా ఆటోలో ఎక్కించి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా సదరు వ్యక్తి పెద్దపెద్ద కేకలు వేయగా కొంతమంది వీడియోలో ఆ సంఘటనను చిత్రీకరించారు. అచట ఉన్న ప్రజల్లో కొంతమంది పోలీసులు గొడవ ఎందుకని చెప్పగా అక్కడ విషయం సద్దుమణిగింది.

అంతట సదరు విషయం తెలిసిన వెంటనే అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మురళీకృష్ణ ఐ.పీ.ఎస్., వెంటనే స్పందించి సదరు ఆర్మీ ఉద్యోగిని పిలిపించి విషయం తెలుసుకుని, పై నలుగురు పోలీస్ సిబ్బందిని ఆర్మ్ రిజర్వ్ కు అటాచ్ చేయడం జరిగింది.

సదరు హలీముల్లా పనిచేయుచున్న ఆర్మీ అధికారులు పోలీస్ వారు తక్షణమే చేపట్టిన చర్యలకు సంతృప్తి చెందిన విషయం తెలియపరిచారు.

సదరు సంఘటనకు సంబంధించిన నివేదిక ఆధారంగా మరియు గౌరవ డి.జి.పి, ఏ.పీ, మంగళగిరి వారి ఆదేశాలు మేరకు, ఎస్పీ గారు మరుసటి రోజు అనగా తేది.08.11.2023 న పై నలుగురు పోలీస్ సిబ్బందిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఆర్మీ ఊద్యోగి పట్ల సదరు పోలీస్ సిబ్బంది వ్యవహరించిన తీరు పై చింతిస్తూ మీడియా మాధ్యమం గా జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీకృష్ణ ఐ.పి.ఎస్ గారు తన విచారాన్ని వ్యక్తం చేశారు మరియు ఇటువంటి సంఘటనులు మరలా పునరావృతం కాకుండా అనకాపల్లి జిల్లా పోలీసులకు ఉత్తర్వులు ఇచ్చారు.

రోడ్లపై గుంతలు పూడ్చి వైకాపా మంత్రులు బస్సు యాత్రలు చేపట్టాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో రోడ్లపై గుంతలు పూడ్చి వైకాపా బస్సు యాత్రలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఇక్కడ గవరపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏసీ బస్సుల్లో యాత్రలు చేస్తే అనకాపల్లి జిల్లా అభివృద్ధి జరగదని, అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించకుండా యాత్రలు చేసే నైతికకు మంత్రులకు లేదని ఆయన అన్నారు.

కాపు సామాజిక వర్గానికి తీరని ద్రోహం చేసిన మంత్రి గుడివాడ అమర్నాథ్ సామాజిక వర్గం కోసం మాట్లాడడం హాస్యాస్పదం అని విమర్శించారు. ఎస్సీ ఎస్టీ బీసీల భూములను దోచుకునేందుకే వైకాపా మంత్రుల బస్సు యాత్ర నిర్వహిస్తున్నారని ఆయన విమర్శించారు

దళిత డ్రైవర్ హత్య,దళిత డాక్టర్ ను మానసికంగా చంపినందుకా వైకాపా సామాజిక యాత్రలు అని ప్రశ్నించారు. ఎస్సీ,బీసీ కార్పరేషన్లను నిర్వీర్యం, బీసీ కార్పరేషన్లకు నిధులు ఇవ్వకపోవడమే సామజిక భద్రతా అన్నారు

జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ ఎస్సీ లపై దండయాత్ర చేస్తున్నారని పీలా విమర్శించారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాదంశెట్టి నీలబాబు, మల్ల సురేంద్ర పోలారపు త్రినాధ ,కాయల మురళి, సబ్బవరపు గణేష్, ఆళ్ల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి ఎమ్ఇఓపై జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో నక్కపల్లి మండల విద్యా శాఖాధికారి నరేష్ పై ఆయన నిర్లక్ష్య వైఖరి కారణం గా జిల్లా విద్యా శాఖధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుంది అని మండలం పి ఆర్ టీ యూ అధ్యక్షులు కార్యదర్శులు టీ వి రమణ ప్రగడ శివాజి లు పత్రికా విలేకరుల కు తెలిపారు. ఎమ్ ఇ ఓ ఆయన అధికారం ను దుర్వినియోగం చేస్తున్నారని పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని వారన్నారు. విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తి ప్రాతిపదికలో అవకతవకలు మరియు పాఠశాలకు గైర్హాజరైన ఉపాధ్యాయులపై ఉదా సేన వైఖరిని ప్రదర్శించడం సీఆర్పీలను జాబ్ షార్ట్ పరంగా కాకుండా వారి విధులను దుర్వినియోగం చేస్తున్నారని విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి తక్కువగా ఉన్న పాఠశాలలకు తాత్కాలిక సర్దుబాటు చేసి విద్యార్థిల విద్యాభివృద్ధికి కృషి చేయాలని పిఆర్టియు సంఘం పక్షాన పలుమార్లు కోరినప్పటికీ అలసత్వం వహిస్తూ నా ఇష్టం అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని వారు అన్నారు. ఉపాధ్యాయుల సరెండర్ లీవ్ను ఎన్కాష్‌చేసుకో వాలని అడిగితే ఈ ప్రభుత్వంలో అటువంటి బిల్లులు మంజూరు చేస్తారా అని మొండి వైఖరితో సమాధానం ఇచ్చుతున్నారని మండలంలోని పాఠశాలలపై సరైన పర్యవేక్షణ చేయకుండా ఉదాసినా వైఖరిని ప్రదర్శిస్తూ ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నార న్నారు మండల విద్యాశాఖ అధికారిపై పిఆర్ టీ యూ నాయకులు జిల్లా విద్యాశాఖధికారులు కు పిర్యాదు చేశారు.

మైక్రోప్లాస్టిక్స్‌పై శిక్షణ తరగతులు ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం మెరైన్ లివింగ్ రిసోర్సెస్ విభాగం ఆధ్వర్యంలో మైక్రో ప్లాస్టిక్స్ ఇన్ మెరైన్ ఎన్విరాన్‌మెంట్- అనాలసిస్, మిటిగేషన్, మేనేజ్‌మెంట్ అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ తరగతులను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ఈ రోజు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మానవాళి మనుగడకు మెరైన్ సిస్టమ్ ఎంతగానో దోహదపడుతోం దన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని సముద్ర కాలుష్యం నియంత్రించడం ఎంతో అవసరమన్నారు. అత్యంత ప్రాధాన్యత, ప్రాముఖ్యత కలిగిన అంశంపై ప్రత్యక్ష శిక్షణ అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. మెరైన్ వ్యవస్థను ప్లాస్టిక్ కాలుష్యం నుంచి పరిరక్షించాల్సిన బాధ్యతను వివరించారు.

యూరోపియన్ కమీషన్ ప్రాజెక్టులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పరిశోధకులు, లెక్చరర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు మెత్తం 25 మంది ఈ శిక్షణకు హాజరయ్యారు. మూడు రోజుల శిక్షణలో భాగంగా నిపుణుల ప్రసంగాలు, ప్రత్యక్ష ప్రయోగశాల శిక్షన అందిస్తారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య పి.జాజకీరామ్, డాక్టర్ కె.ఉమాదేవి, ఆచార్య కె.వి రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర ప్రారంభించిన వైవి సుబ్బారెడ్డి

పరవాడ,(విశాఖ సమాచారమ్): అనకాపల్లి నియోజక వర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక సాధికారత బస్సు యాత్ర ను గురువారం ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు వై.వి సుబ్బారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల వాణిజ్య ఐటి శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్ , అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతమ్మ , పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ,వైయస్సార్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, పరవాడ జెడ్పటిసి పైలా సన్యాసి రాజు, రాష్ట్ర సిఈసి సభ్యులు పైలా శ్రీనివాసరావు,ముఖ్య నాయుకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాతృత్వానికి దత్తత ఒక మార్గం

విజయనగరం, (విశాఖ సమాచారమ్): దత్తత కూడా మాతృత్వానికి మరో మార్గమని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. అనాధ పిల్లలను దత్తత తీసుకోవడం ద్వారా మాతృత్వపు మమకారాన్ని, ప్రేమను పొందవచ్చునని సూచించారు. నవంబర్ నెలను మాతృత్వ మాసోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడంతో, దీనికి సంబంధించిన ప్రచార గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి గురువారం విడుదల చేశారు. పిల్లలను చట్టపరంగా దత్తత పొందే మార్గాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, ఐసిడిఎస్ పిడి బి.శాంతకుమారి, సిడబ్ల్యూసి ఛైర్మన్ హిమబిందు, ఇన్‌ఛార్జ్ డిసిపియు నాగరాజు, పిఓఐసి రామకోటి, డిసిపియు సిబ్బంది పాల్గొన్నారు.

దీపావళి పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంపిణీ చేసిన ఎమ్‌వివి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గురువారం 22.వ వార్డులో మొదటిగా 1086146 మంగాపురం కాలనీ సచివాలయంకు ఎంవీవీ సత్యనారాయణ గారు పార్లమెంటు సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త దీపావళి పండగ సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేస్తూ ఆ సచివాలయం వద్ద ప్రతి ఇంటికి ఈరోజుసాయంత్రం పీతల గోవింద్ పర్యవేక్షణలో స్వీట్ బాక్స్‌లు వాలంటీర్లు చేతులు మీదుగా కన్వీనర్లుగృహ సారథులు చేతుల మీదగా ప్రతి ఇంటికి పంపిణీ చేసారు.

ఏయూతో శ్రీలంక వర్సిటీ ఎంఓయూ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయంతో శ్రీలంకకు చెందిన జయవర్ధనపుర విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం చేసుకోనుంది. దీనిపై ఈ రోజు ఏయూ పాలక మండలిసమావేశ మందిరంలో డిసెంబర్ 9వ తేదీన ఏయూలో నిర్వహించిన సమావేశంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వర్చువల్ విధానంలో శ్రీలంకలోని శ్రీ జయవర్ధనపుర విశ్వవిద్యాలయం ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఏయూలో పాలి, బుద్ధియన్ స్టడీస్ కోర్సుల నిర్వహణతకు సంబంధించిన సిలబస్ తయారీ, బోధన సిబ్బంది, పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విధానం తదితర అంశాల పై చర్చించారు. సిలబస్ సమగ్రంగా చర్చించి ఖరారు చేయాలన్నారు. అనంతరం డిసెంబర్ 9వ తేదీన ఏయూలో ఎంఓయూ చేసుకునే దిశగా చర్చలు చేపట్టాలన్నారు. జయవర్ధనే విశ్వవిద్యాలయం వీసీ, ఇతర అధికారులు, ఆచార్యులను ఏయూ పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశానికి ఆహ్వానించారు. అదే రోజున వేదికపై ఎంఓయూ చేసుకోవాలని ప్రతిపాదించారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం గ్రంధాలయంలో పురాతన తాళపత్రాలు ఉన్నాయని, వీటిలో కొన్ని పాలి భాషలో రచించినవి ఉన్నాయని, వీటిపై అధ్యయనం చేయాలని, పరిశోధనలను ప్రోత్సహిస్తామని ఏయూ వీసీ తెలిపారు. ఏయూను సందర్శించే సమయంలో గ్రంధాలయంలోని తాళపత్రాలను పరిశీలించాలని సూచించారు.

సదస్సులో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఓఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్, శ్రీలంక వర్సిటీ వీసీ ఆచార్య ఎం.వర్మలాల్, కోర్సు సమన్వయకర్త డాక్టర్ నిమలీ తక్షిల,యోగావిభాగం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్ భానుకుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.నరసింహా రావు, ఏయూ కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వైకుంఠ ఏకాదశి టికెట్ల విడుదల

తిరుమల: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి వైకుంఠద్వార దర్శన టికెట్ల కోటాను టీటీడీ శుక్రవారం ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. డిసెంబరు 23 నుంచి జనవరి 1వ తేదీ వరకు పదిరోజుల పాటు వైకుంఠద్వార దర్శనాలుంటాయి. ఈ క్రమంలో రోజుకు 25 వేల చొప్పున పదిరోజులకు సంబంధించిన 2.25 లక్షల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను, రోజుకు 2 వేల చొప్పున శ్రీవాణి ట్రస్టు దాతల టికెట్లను టీటీడీ శుక్రవారం విడుదల చేయనుంది. ఉదయం 10 గంటలకు రూ.300 దర్శన టికెట్లు, మధ్యాహ్నం 3 గంటలకు శ్రీవాణి ట్రస్టు దాతల టికెట్లను విడుదల చేయనున్నారు. అలాగే సాయంత్రం 5 గంటలకు ఈ పదిరోజులకు సంబంధించిన గదుల కోటాను కూడా విడుదల చేస్తారు.

ఆంధ్రా కురియన్ ఆడారి తులసీరావు తొలి వర్ధంతి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఏకధాటిగా 37 ఏళ్ళ పాటు విశాఖ డెయిరీ ఛైర్మన్‌గా పాడి రైతుల అభ్యున్నతి కోసం అహర్నిశలూ కృషి చేసి ప్రజలకు నాణ్యత,నమ్మకంతో కూడిన పాలఉత్పత్తులనందివ్వడంలోసఫలీకృతులమైన,ఆంధ్రాకురియన్ గా పేరు పొందిన 1986 ఆగస్టు 29వ తేదీన విశాఖ డెయిరీ ఛైర్మన్‌గా తులసీరావు డెయిరీ రంగంలోకి అడుగు పెట్టినప్పటి నుంచి ఉత్తరాంధ్రలో పాల పొంగులు తెప్పించిన ఆడారి తులసీరావు తొలి వర్ధంతిని బుధవారం నాడు యలమంచిలిలో గల స్వగ్రామంలో ఆయన కుమారుడు విశాఖపట్నం పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్,నంతోష్,కుమార్తె యలమంచిలి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పిల్లారమా కుమారిలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు తులసీరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నివాళులర్పించిన వారిలో డిప్యూటీ సీఎం,పంచాయతీ రాజ్ శాఖా మంత్రి బూడి ముత్యాల నాయుడు, ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి ఎంపి భీశెట్టి సత్యవతి,విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు,జిల్లా వైసీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్,మాజీ మంత్రి వైసీపీ నాయకులు దాడి వీరభద్రరావు,అనకాపల్లి జిల్లా వైసీపీ పరిశీలకులు దాడి రత్నాకర్,విశాఖ డెయిరీ ఎండీ వెంకట్రావు,మాజీ ఎంపీ పప్పల చలపతిరావు,మాజీ ఎమ్మెల్యే,అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పీలా గోవింద్ సత్యనారాయణ,రాష్ట్ర బిసి సాధికార కన్వినర్ మళ్ళ సురేంద్ర,వైసీపీ నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం,డీసీసీబీ మాజీ ఛైర్మన్ సుకుమార్ వర్మ, యలమంచిలి వైసీపీ పట్టణ అధ్యక్షులు బొడ్డపు ఎర్రయ్యదొర, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాయకులు,విశాఖ డెయిరీ డైరెక్టర్లు,మున్సిపల్ అధికారులు,కౌన్సిలర్లు, నర్సంచ్ లు,కో-ఆప్షన్ సభ్యులు దూది నర్సింహమూర్తి,వైసీపీ నాయకులు ఆడారి శ్రీధర్(చిన్నా),డెయిరీ సిబ్బంది,తులసీరావు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

సంతాన సాఫల్యతకు

ఆయుర్వేద మందులతో చికిత్స

కృత్రిమ పద్ధతులు కాకుండా ఎటువంటి ఆపరేషన్స్ లేకుండా మీరే మీ పిల్లలుగా పుట్టాలి అనుకునే వారు సంప్రదించండి.

Dr.R. Sivaji Ph.D,. INFERTILITY SPECIALIST

ట్రైఫోర్స్ : మీ వ్యాధులకు మీరు వాడే మందులతో పాటు వాడిన ఆయా వ్యాధులు తొందరగా శాస్వతంగా తగ్గుతాయి ట్రైఫోర్స్ పోర్ట్ : వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తకు వాడే మంది. ఇది నిత్య యవ్వనంతో సంపూర్ణ ఆరోగ్యంతో దీర్ఘకాలం జీవించేలా చేస్తుంది.

Online & offline Cell: 94401 04422

శ్రీ స్వామి నారాయణ గురుకుల అంతర్జాతీయ పాఠశాలకు భూమి పూజ

పులివెందుల: దేశంలో అత్యంత ప్రాచుర్యం కలిగిన శ్రీ స్వామినారాయణ అంతర్జాతీయ గురుకుల విద్యాసంస్థానికి ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భూమి పూజ చేశారు.

స్థానిక పులివెందుల పట్టణంలోని ఏపీ కార్ల వద్ద ఎదురుగా ఉన్న 12 ఎకరాల్లో రూ 60 కోట్ల వ్యయంతో శ్రీ స్వామి నారాయణ గురుకుల విద్యాపీఠాన్ని నిర్మించనున్నారు. తొలి విడతలో రూ 26 కోట్లు ఖర్చు చేయనున్నారు. 2025 నం నుంచి అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని సంస్థ యాజమాన్యం తెలిపింది.

జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం పులివెందులలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీ నారాయణస్వామి అంతర్జాతీయ గురుకుల విద్యాపీఠానికి సంబంధించిన స్వామీజీలతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం హైదరాబాదు, జబ్బర్ల నుంచి వచ్చిన గురుకుల పీఠానికి చెందిన విద్యార్థులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంట జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంబాద్ భాష,కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయరామరాజు జెసి గణేష్ కుమార్, పులివెందుల ఆర్డీవో వెంకటేశం, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మనోహర్, గురుకుల పాఠశాల స్వామీజీలు,సర్వ శిక్ష అభియాన్ ప్రభాకర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ సాయి గ్రేస్,ఫైల్వే కొండాపురం ఎంఆర్వో శోభన్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

GOLDEN INDUSTRIES

GOLDEN THINGS

Chicken Dressing Machine, Grinders & Rubbers
Sales & Service Done Here

GRAND Opening SOON

Cell : 7997792877, 9493984896

9-72/3, Daminedu, Near Collector Office, Tirupathi.

మారేడుపూడి జంక్షన్ వద్ద బస్సుయాత్ర ప్రారంభించిన వైవీ సుబ్బారెడ్డి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి నియోజకవర్గంలో వైసీపీ సామాజిక సాధికారత బస్సు యాత్రను మారేడుపూడి వద్ద ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, మాజీ ఎంపీ వైవి ప్రారంభించారు.

మారేడుపూడి జంక్షన్ నుంచి కశింకోట మండలం. లోతుగెడ్డ వరకు భారీ ఎత్తున ర్యాలీగా వెళ్లి, అక్కడ ను నిర్మించిన 120 జగనన్న గృహాలను ప్రారంభించారు. మొదటివిడత సామాజిక యాత్ర ముగింపుగా వైవీ సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ఒకే ప్రాంగణంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, సెంటర్లను సుబ్బారెడ్డి, సచివాలయ భవనాన్ని ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు ప్రారంభించారు. మెడల్ స్కూల్ ను ఎస్ వి సుబ్బారెడ్డి సందర్శించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడఅమర్నాథ్ , అనకాపల్లి ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి, పెందుర్తి, నర్సీపట్నం ఎమ్మెల్యేలు అన్నంరెడ్డి అదీప్ పెట్ల ఉమా శంకర గణేష్, గొల్ల బాబూరావు, వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, మార్కెట్ కమిటీ వైర్మన్ గొల్లవల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676